క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
8-11-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:230

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

మహేష్ కుమార్ గౌడ్

నిస్సహాయత!

కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలపై ఆవేదన

నేతలు తనను లెక్కచేయడం లేదని అధిష్టానానికి లేఖ

బడా నేతల ను వదిలి చిన్న నాయకులపై ఫిర్యాదు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ కాంగ్రెస్ పంచాయితీ మళ్లీ ఢిల్లీకి చేరింది. పార్టీలో ఉన్న అంతర్గత కుమ్ములాటలు, నేతల మధ్య సమన్వయ లోపం మరోసారి ఢిల్లీకి చేరడం విశేషం. పార్టీని క్రమశిక్షణతో నడపాల్సిన పీసీసీ చీఫ్ పదవిలో ఉన్నప్పటికీ.. సీనియర్ నేతలు తనను ఎంత మాత్రం లెక్క చేయడం లేదన్న తీవ్ర అసహనం, నిస్సహాయతతో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ నాయకత్వానికి ప్రత్యేక నివేదికను పంపారు.

ఢిల్లీలోని ఓ హోటల్ లో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే

- మిగతా 2వ పేజీలో



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లోనే ఉంటారా? లేకుంటే ఎన్నికల నాటికి వేరే పార్టీలో చేరుతారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. గత కొంతకాలంగా పార్టీ రాష్ట్ర నాయకత్వం పై, సొంత ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారు రాజగోపాల్ రెడ్డి. కానీ ఆయనపై చర్యలు తీసుకోవడానికి కాంగ్రెస్ నాయకత్వం వెనుకడుగు వేస్తోంది.



కోమటిరెడ్డి అంటే అంత భయమా?

పరిధి దాటుతున్న రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు

సొంత పార్టీతో పాటు ప్రభుత్వం పై తరచూ అనుచిత వ్యాఖ్యలు

చర్యలకు వెనుకడుగు వేస్తున్న హై కమాండ్

మినహాయింపులపై సొంత పార్టీలోనే చర్చ

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

కనీసం షోకాజ్ నోటీసు ఇచ్చేందుకు సైతం ఆ పార్టీ ఆసక్తి చూపడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బలమైన నేత కావడంతోనే వెనుకడుగు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. మరోవైపు పార్టీ హైకమాండ్ లో ఆయనకు మంచి పట్టు ఉన్నట్టు అర్థం అవుతుంది. అదే సమయంలో ఆయనకు మంత్రి పదవి ఇవ్వకుండా సీఎం రేవంత్ సైతం తెగువ ప్రదర్శిస్తున్నారు.

రోజురోజుకు పెరుగుతున్న అసంతృప్తి..

కొండా సురేఖ ఉదంతం తర్వాత పార్టీలో అసంతృప్త స్వరాలు ఉండవని అంతా భావించారు.

- మిగతా 2వ పేజీలో



‘ధరణి’ పేరుతో దందా!

- తెలంగాణలో స్వీడ్ పెంచిన సీఐడీ
- గులాబీ పార్టీ అగ్ర నేతలపై గురి
- భారీగా అక్రమాలు వెలుగులోకి..

తెలంగాణలో రాజకీయం మరోసారి వేడెక్కింది. గత గులాబీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి భూముల డిజిటల్ పోర్టల్ లో జరిగిన అక్రమాలపై తెలంగాణ సిఐడి రంగంలోకి దిగింది. దీంతో ఒక్కసారిగా సీన్ మారింది. సిఐడితోపాటు ప్రత్యేక దర్యాప్తు బృందాలు సైతం రంగంలోకి దిగాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, ఇతర జిల్లాల్లో రహస్య ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. ధరణి ఆపరేటర్లు, అధికారులను వరుసగా కష్టానికి తీసుకోవడం సంచలనంగా మారుతోంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: నాటి ప్రభుత్వంలోని పెద్దల ఆదేశాల మేరకే సెక్షన్ 22 ఏ కింద ఉన్న నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ మరియు విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా ప్రైవేటు వ్యక్తుల పేరిట బదిలీ చేశారని ప్రాథమిక ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది. అందుకే విచారణ లో వేగం పెరిగినట్లు సమాచారం.

అనుమానాస్పద భూ లావాదేవీలు..

ధరణి పోర్టల్ లో అక్రమాలకు సంబంధించి.. ఫోరెన్సిక్ ఆడిట్లో పదివేలకు పైగా అనుమానాస్పద భూ లావాదేవీలు వెలుగు చూసాయి. ప్రధానంగా రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని విలువైన భూముల హక్కుల మార్పిడి వెనుక ఎవరున్నారనే కోణంలో సిఐడి ప్రధానంగా దృష్టి సారించింది.

మిగతా 2లో



అట్టహాసంగా ‘వంగవీటి’ ప్రమాణ స్వీకారం!

మేయర్ గా బాధ్యతలు స్వీకరించనున్న రాధాకృష్ణ

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు..

తరలిరానున్న మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, ఇతర సినీ ప్రముఖులు



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: విజయవాడ మేయర్ గా వంగవీటి రాధాకృష్ణ ఘనవిజయం సాధించారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా పవర్ పాలిటిక్స్ కు దూరం అయ్యారు. రాజకీయంగా తప్పక అడుగులు వేయడంతో

మిగతా 2లో



ప్రాజెక్టుల్లో చుక్క నీరు వృథా చేయొద్దు..

రైతులకు సీఎం రేవంత్ హెచ్చరిక!

ఎల్‌నినోపై ప్రత్యేక అసెంబ్లీ.. బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ సవాల్

సంక్రాంతి తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ప్రకటన

ప్రాజెక్టుల్లో మిగిలిన నీరు తాగునీటి అవసరాలకే వినియోగించాలని స్పష్టీకరణ

రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచన

గడ్డం పెంచితే నాలా కాలేరు.. కేటీఆర్‌పై రేవంత్ సెటైర్లు



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశముందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీళ్లు తాగునీటి అవసరాలకే సరిపోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, రైతులు ఆరుతడి పంటలే సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

3లో

విజయసాయిరెడ్డి టార్గెట్ ఫిక్స్!

- 11న కొత్త రాజకీయ పార్టీ
- నేతల చేరికలు ప్రారంభం
- వైసిపి తో పాటు రెడ్డి సామాజిక వర్గమే లక్ష్యం



2లో

ఏపీలో ఇక కాంగ్రెస్!

- చీరాల విజయంతో గట్టి ఆలోచనతో హస్తం
- వైసీపీ సీనియర్ నేతలను ఆకర్షిస్తే ఎంతో ప్రయోజనం
- పూర్వవైభవం భాయం అంటున్న విశ్లేషకులు





భారత్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం!

వంద దేశాల నుంచి 450 మంది ప్రతినిధుల రాక

ఈనెల 12 నుంచి మూడు రోజులపాటు పారిశ్రామిక పెట్టుబడుల సదస్సు

హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహణ..చురుగ్గా ఏర్పాట్లు

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం గట్టి

3లో

చీరాల టిడిపిదే!

- కూటమి చైర్పర్సన్ అభ్యర్థి ఘనవిజయం
- బలంగా పుంజుకున్న కాంగ్రెస్
- వార్డు స్థానాల్లో రెండో స్థానం
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీ రాజకీయాల్లో చీరాలది ప్రత్యేక స్థానం. అక్కడ ఎప్పుడూ రాజకీయాలు హాట్ హాట్ గానే ఉంటాయి. తాజాగా అక్కడ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టిడిపి కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది. భారీ వర్షాల కారణంగా అక్కడ ఫలితాలు ఆలస్యంగా వెల్లడయ్యాయి. శుక్రవారం ఓట్ల లెక్కింపులో



చీరాల టిడిపిదే!



కోగా.. మిత్రపక్షాలైన జనసేన రెండు, బిజెపి ఒక వార్డులో గెలుపొందింది. అయితే అనూహ్యంగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ పుంజుకుంది. పది వార్డులను కైవసం చేసుకుని రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాలకే పరిమితమై.. మూడో స్థానానికి పడిపోయింది. దీనిని ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకో లేకపోతున్నాయి.

ఆమంచి ప్రభావం..

చీరాలలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణ ప్రసాద్ ప్రభావం అధికంగా ఉంటుంది. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. బలమైన అభ్యర్థులను వార్డు స్థానాలకు పోటీ చేయించారు. దీంతో మంచి ఫలితాలే వచ్చాయి. మరోవైపు స్థానిక టిడిపి ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఒక వ్యూహం ప్రకారం పని చేశారు. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి కూటమి ఘనవిజయం సాధించింది. ఇక్కడ వైసిపి ఇన్చార్జిగా కరణం బలరాం కుమారుడు వెంకటేష్ ఉన్నారు. అయితే ఇప్పుడు వ్యక్తిగతంగా ఆమంచి కృష్ణమోహన్ తన ప్రభావం చాటుకున్నారు. దీంతో వైసీపీలో సమీకరణలు మారే అవకాశం ఉంది. అక్కడ ఆమంచి కృష్ణ మోహన్ ను వైసీపీలోకి రప్పించాలన్న ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే చీరాల మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చినట్లే.

తెలుగుదేశం పార్టీ చైర్పర్సన్ అభ్యర్థి.. సమీప ప్రత్యర్థి పై ఏకంగా 6468 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి ప్రత్యక్ష పద్ధతిలో నమోదైన ఓట్ల లెక్కింపు ఉత్కంఠంగా జరిగింది. టిడిపి అభ్యర్థికి అత్యధికంగా 21, 833 ఓట్లు పోలయ్యాయి. ప్రధాన ప్రత్యర్థ్యాధిగా నిలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 15,415 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి 11, 025 ఓట్లు రావడం విశేషం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ఓట్లను చీల్చుకున్నాయి. అయినా సరే కూటమి ఓటు బ్యాంక్ అత్యంత పటిష్టంగా నిలబడి తిరుగులేని ఆధిపత్యం కనబరి చింది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రజలు ఆమోద ముద్ర వేశారు.

ఏకపక్ష విజయం..

కౌన్సిలర్ స్థానాలకు సంబంధించి టీడీపీ కూటమి ఏకపక్షంగా విజయం సాధించింది. మొత్తం వార్డుల్లో ఎన్డీఏ కూటమి ఏకంగా 25 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో తెలుగుదేశం పార్టీ ఒంటరిగానే 22 వార్డులను గెలుచు

కోమటిరెడ్డి అంటే అంత భయమా?



(మొదటి పేజీ తరువాయి)

కానీ రోజురోజుకు పెరుగుతోంది అసమ్మతి, ఆపై అంతర్గత విభేదాలు. నేరుగా సీఎం పైనే వ్యాఖ్యలు చేస్తున్నారు రాజగోపాల్ రెడ్డి. అయినా సరే ఆయనపై వేటు వేసేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పోనీ రాజగోపాల్ రెడ్డి చరిత్రను పరిశీలిస్తే.. ఆయన ఏనాడు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉండి గెలుపు కోసం పోరాడిన వ్యక్తి కాదు. 2022లో ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేశారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టాలన్న వ్యూహంతోనే ఆ పని చేశారు. ఆ తరువాత తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని స్పష్టమైన వాతావరణం కనిపించేసరికి.. అసెంబ్లీ ఎన్నికల ముంగిట ఆయన మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరారు. అలా అవకాశవాద రాజకీయాలతో పార్టీలోకి వచ్చిన ఆయన.. ఎట్టి పరిస్థితుల్లో తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని పదేపదే బెదిరింపులకు దిగుతున్నారు.

బ్లాక్ మెయిలింగ్ తరహాలో..

ఇటీవల రాజగోపాల్ రెడ్డి మాటలు పరిధి దాటుతున్నాయి. బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలు పతాక స్థాయికి చేరుతున్నాయి. పార్టీ తనకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. లేదంటే ఊరుకోను అంటూ హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ బిల్లులు, టెండర్ల విషయంలోనే కాదు.. సీఎంతో సహా క్యాబినెట్ మంత్రులపై బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటువంటి క్రమశిక్షణ రాహిత్యాన్ని చూస్తూ ఊరుకోవడం ద్వారా ఇతర నేతలకు ఒక తప్పుడు సందేశం వెళ్తుంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకుని మరికొందరు నేతలు కూడా ప్రభుత్వంపై, పార్టీ నాయకత్వంపై బహిరంగంగా రెచ్చిపోవడానికి అవకాశముంటుంది. అయితే ఈ విషయంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిస్సహాయంగా ఉన్నారు.. అటు పార్టీ హై కమాండ్ కూడా ఈ విషయంలో ఏమీ పట్టనట్టుగా ఉంది. ఇలానే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి నష్టం ఖాయం.

మహేష్ కుమార్ గౌడ్ నిస్సహాయత!



(మొదటి పేజీ తరువాయి)

తోట లక్ష్మీకాంతరావు మధ్య చోటు చేసుకున్న తీవ్ర వాగ్వాదం పార్టీ పరువును బజారున పడేసింది. దీనిపై పిసిసి నాయకత్వం సీరియస్ గా చర్యలకు ఉపక్రమించింది.

ఇద్దరు నేతల గైర్హాజరు..

ఢిల్లీ ఘటనకు సంబంధించి మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును వివరణ కోరేందుకు ఇద్దరు నేతలను గాంధీభవన్ కు రావాల్సిందిగా పిసిసి చీఫ్ ఆదేశించారు. కానీ వారు ఆయన పిలుపును పట్టించుకోలేదు. గాంధీభవన్ కు రాలేదు. దీంతో తన నాయకత్వానికే విలువ లేకుండా పోతోందని మహేష్ గౌడ్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ బాహాటంగా వివాదాలకు దిగిన నేతలను కూర్చోబెట్టి మాట్లాడేందుకు గాంధీభవన్ కు రావాలని కోరినా ఇద్దరూ స్పందించలేదు. తన మాటను సొంత పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు వినకపోతే సంస్థాగతంగా పార్టీని ఎలా ముందుకు నడపగలమని.. ఈ విషయంలో అధిష్టానమే



జోక్యం చేసుకొని క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కాంగ్రెస్ అగ్ర నేతలను కోరినట్లు తెలుస్తోంది.

రాజగోపాల్ రెడ్డి పేరు లేకుండా..

ఇంకోవైపు మహేష్ గౌడ్ అధిష్టానానికి పంపిన లేఖలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేరును ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఆయన చేస్తున్న వ్యాఖ్యలు పార్టీతో పాటు రేవంత్ సర్కార్ ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని.. ప్రభుత్వ పనితీరును స్వపక్ష ఎమ్మెల్యే నే అవమానించేలా మాట్లాడడం వల్ల విపక్షాలకు రాజకీయ ఆయుధాలు ఇచ్చిన క్లోతోందని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుల పర్వంలో మహేష్ కుమార్ గౌడ్ అనుసరించిన వైఖరి పై ఇప్పుడు చర్చ నడుస్తోంది. ఎందుకంటే మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తీవ్ర విమర్శలు చేస్తున్న ఆయన ప్రస్తావన లేకుండా లేఖ రాయడంపై కాంగ్రెస్ పార్టీలోనే ఒక విధానమైన చర్చ జరుగుతోంది. బడా నేతలపై వేటువేసే ధైర్యం లేక.. కేవలం కొందరు నేతలను మాత్రమే టార్గెట్ చేస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచి వినిపిస్తున్నాయి.

'ధరణి' పేరుతో

దందా!

(మొదటి పేజీ తరువాయి)

సిరిసిల్ల, సిద్దిపేట ప్రాంతాల నుంచి ప్రారంభమైన విచారణ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఆపరేటర్ల డిజిటల్ కి లను ఉపయోగించి.. రాత్రి వేళల్లో జరిగిన లాగిన్ లను బయటకు తీస్తుండడంతో నాటి రెవెన్యూ యంత్రాంగం పై వల బిగుస్తోంది. కేవలం దిగువ స్థాయి సిబ్బంది లేదా ఆపరేటర్లనే కాకుండా.. ఈ భూముల దందాల వెనుక లబ్ధి పొందిన అసలైన పెద్దల పేర్లను సిఐడి బయటకు తీసేందుకు సిద్ధపడుతుండడం గులాబీ పార్టీ నేతల్లో ఆందోళన కలిగిస్తోంది.

బిగిస్తున్న ఉచ్చు..

దర్యాప్తు వేగవంతం అవుతున్న వెనుక భారీ రాజకీయ వ్యూహం ఉన్నట్టు అర్థమవుతోంది. ఈ విచారణ లక్ష్యం కేవలం అక్రమాలను వెలికి తీయడమే కాకుండా గులాబీ పార్టీ అగ్ర నేతలను నేరుగా టార్గెట్ చేయడమే నన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాలేశ్వరం, ఫోన్ టాపింగ్ వ్యవహారాలతో పాటు ధరణి అక్రమాలను కూడా గులాబీ పార్టీ అధినాయకత్వానికి చుట్టుముట్టించే వ్యూహంతోనే సిఐడిని రంగంలోకి దించారని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలుగా పవర్ సెంటర్ గా పనిచేసిన నాటి మున్సిపల్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు, కీలక నేతల పాత్ర పై ఈడీ లేదా సిఐడి కఠిన చర్యలు తీసుకునే దిశగా ఆధారాలు సేకరిస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా గులాబీ పార్టీ అగ్ర నేతల పేర్లు బయటకు వస్తున్నాయి. సిఐడి విచారణలతో అక్రమాల గుట్టురట్టయితే గులాబీ పార్టీ అగ్రనేతలకు చట్టపరమైన చిక్కులు పంపకపోవచ్చు. చూడాలి చివరకు ఏం జరుగుతుందో..

కానిస్టేబుల్ కిరాతకం..

భార్యను హత్య చేసిన ఓ ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్.. మృతదేహాన్ని మూటలో కట్టి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లి గోదావరిలో పడేశాడు. ఈ ఘటనలో అతడికి తండ్రి కూడా సహకరించాడు. పోలీసుల విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నదిలో గాలింపు చేపట్టిన పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు. నిందితుడి తండ్రిని ఇంకా అరెస్టు చేయాల్సి ఉంది.కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ బి. రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం పట్టణంలోని గొల్లగూడెంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న బోడా నరేందర్ (ఏఆర్‌పీసీ-623) నవంబర్ 3 రాత్రి భార్య భవానీ (29)ని గొంతు నులిమి హత్య చేశాడు. చేతులతోపాటు స్కార్ఫ్ ఉపయోగించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. అనంతరం మృతదేహాన్ని గోళియా తండాలోని తన స్వగ్రామానికి తీసుకెళ్లాడు. తండ్రి బోడా హరిలాల్ సాయంతో వ్యవసాయ పొలంలో దాచిపెట్టాడు. నవంబర్ 4 రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరూ కలిసి మృతదేహాన్ని ద్విచక్రవాహనంపై భద్రాచలానికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి-30 మీదుగా సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించి గోదావరి వంతెన వద్దకు చేరుకున్నారు. అక్కడ మృతదేహాన్ని నదిలో పడేసి ఆధారాలు మాయం చేసేందుకు ప్రయత్నించారు.

అట్టహాసంగా 'వంగవీటి' ప్రమాణ స్వీకారం!

ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన విషయంలో ప్రత్యేక ఆలోచన చేశారు. అందుకే తెలుగుదేశం పార్టీ నుంచి జనసేనలోకి పంపించి పొత్తులో భాగంగా మేయర్ పదవి వచ్చేలా ప్రణాళిక వేశారు. ఆ ఇద్దరు నేతల నమ్మకం వమ్ము కాలేదు. భారీ మెజారిటీతో గెలిచారు వంగవీటి రాధాకృష్ణ. అందుకే రాధాకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. సినీ ప్రముఖులు మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ సైతం వేడుకకు హాజరవుతారని టాక్ నడుస్తోంది. సుదీర్ఘ విరామం తర్వాత వంగవీటి కుటుంబం నుంచి రాధాకృష్ణ పదవిని అలంకరిస్తుండడంతో రంగా రాధా మిత్రమండలి లో జోష్ నెలకొంది. సామాజిక వర్గాల ఈక్వేషన్ కూడా విజయవాడలో సక్సెస్ చేసింది కూటమి.

తండ్రికి తగ్గ తనయుడిగా..

వంగవీటి మోహన్ రంగ పేరు చెబితేనే విజయవాడ పులకించుకుపోతుంది. ఆయన కాపుల ఆరాధ్య దైవం. విజయవాడ కార్పొరేటర్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు మోహన్ రంగా. అటు తరువాత తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అయ్యారు.



కానీ రాధాకృష్ణ మాత్రం 2004లో నేరుగా ఎమ్మెల్యేగా గెలిచి అతి చిన్న వయసులోనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే మధ్యలో పార్టీలు మారడం.. ఎన్నెన్నో రాజకీయ అవమానాలను ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ఆయనకు మంచి గౌరవం దక్కింది. విజయవాడ మేయర్ గా ఛాన్స్ దక్కించుకున్నారు. రాజకీయాలకు చాలా దగ్గరగా ఉంటుంది విజయవాడ నగరం. అందుకే అట్టహాసంగా మేయర్ ప్రమాణస్వీకారం వేడుకలు జరపాలని నిర్ణయించారు. కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మిగతా మంత్రులు సైతం హాజరయ్యే అవకాశం ఉంది.

సినీ పరిశ్రమతో సంబంధాలు..

వంగవీటి రాధాకృష్ణకు తెలుగు సినీ ప్రముఖులు కూడా మంచి సుపరిచితులు. పేరున్న కుటుంబం కావడంతో రాధాకృష్ణతో వ్యక్తిగత సంబంధాలు కూడా ఉన్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీలో కూడా పనిచేశారు. చిరంజీవితో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు జనసేనలో ఉండటంతో మరింత దగ్గరయ్యారు. ఆపై కూటమిలో కీలక భాగస్వామిగా ఉండడం.. రాజకీయ ప్రధాన కేంద్రం కావడంతో రాధాకృష్ణ ప్రమాణస్వీకారం వేడుకలకు నందమూరి బాలకృష్ణ కూడా వచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. వీరే కాకుండా సినీ ప్రముఖుల్లో చాలామంది, రాజకీయ అతిరథ మహారథులు సైతం వేడుకలకు హాజరయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. చూడాలి మరి..

విజయసాయిరెడ్డి టార్గెట్ ఫిక్స్!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: కొత్త పార్టీ ఏర్పాటు దిశగా విజయసాయిరెడ్డి కీలక అడుగులు వేస్తున్నారు. ఈనెల 11న కొత్త పార్టీని ప్రకటించనున్నారు. గత కొంతకాలంగా కొత్త పార్టీ ఏర్పాటు పై ప్రకటనలు చేస్తూ వచ్చారు విజయసాయిరెడ్డి. కానీ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వచ్చారు. అయితే ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుకున్న సమయానికి పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేసేందుకు కసరత్తు మొదలుపెట్టారు. దాదాపు రెండేళ్ల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన ఆయన వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. కానీ తర్వాత మనసు మార్చుకుని రాజకీయ ఆసక్తి ఉందని మరోసారి బయటపెట్టారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తానని.. అనుబంధంగా మీడియాను సైతం ఏర్పాటు చేస్తానని చెప్పినా ఆయన.. డిజిటల్ మీడియా ప్రక్రియను పూర్తి చేసి ఇప్పుడు రాజకీయ పార్టీ ఏర్పాటుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. దీంతో ఏపీలో మరో కొత్త పార్టీ ఏర్పాటు ఖాయమని తేలిపోయింది.

ఓ ఇద్దరు నేతల చేరిక..

విజయసాయిరెడ్డి ప్రకటించే కొత్త పార్టీలోకి చాలామంది నేతలు వెళ్తారని ప్రచారం నడిచింది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్దగా మొగ్గు చూపలేదు. మరోవైపు ఆయన రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తారని ప్రచారం నడిచింది. అందుకు తగ్గట్టుగానే ఓ ఇద్దరూ నేతలు విజయసాయిరెడ్డి తో కలిసి పని చేసేందుకు ముందుకు వచ్చారు. విశ్వహిందూ పరిషత్ నాయకురాలు సుమతి రెడ్డి, హిందూ షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి నేత బోని గణేష్ విజయసాయిరెడ్డి పార్టీలో కలిసేందుకు.. ఆయనతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సుమతి రెడ్డి మాట్లాడుతూ సాయి రెడ్డి తోనే హక్కుల పరిరక్షణ సాధ్యం అని చెప్పుకొచ్చారు. గణేష్ మాట్లాడుతూ ఎస్సి- హిందువుల హక్కులను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. తాము హిందూ ఎస్సీలమని పేర్కొన్నారు.

ప్రత్యేక అజెండాతో..

ఈ నేతల చేరికతో విజయసాయిరెడ్డి కొత్త పార్టీ అజెండా స్పష్టంగా తెలియజేస్తోంది. హిందూ అజెండాతో.. రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకున్నట్లు స్పష్టమవుతుంది. మరోవైపు విజయసాయిరెడ్డి జగన్మోహన్ రెడ్డిని మరోసారి టార్గెట్ చేసుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తనను పొమ్మన లేక పొగ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నెన్నో అవమానాలను ఎదుర్కొని బయటకు వచ్చేసానని చెప్పారు. హిందూ అజెండాతో పాటు రెడ్డి సామాజిక వర్గం నేతలే విజయసాయిరెడ్డి ఆశ్రయిస్తుండడం గమనార్హం.

ఏపీలో ఇక కాంగ్రెస్!



(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనం అవుతుండడంతో కాంగ్రెస్ క్రియాశీలకంగా మారే అవకాశం ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాలలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచింది. అక్కడ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణప్రసాద్ రూపంలో బలమైన నాయకత్వం లభించడంతో.. కాంగ్రెస్ గట్టి ప్రదర్శన చేసింది. గౌరవప్రదమైన వార్డు స్థానాలను గెలుచుకుంది. పదివేలకు పైగా ఓట్లు సాధించింది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గాల్లో సరైన నాయకత్వం లభిస్తే పూర్వ వైభవం సంతరించుకునే అవకాశం ఉంది. నిజంగా ఇది కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగించే విషయం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లను కాంగ్రెస్లోకి రప్పించి యాక్టివ్ చేస్తే ఆ పార్టీకి పూర్వవైభవం ఖాయమని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

విభజన తర్వాత గల్లంతు..

రాష్ట్ర విభజన తర్వాత దశాబ్దానికి పైగా ఉనికి కోల్పోయింది కాంగ్రెస్ పార్టీ. ఏ ఎన్నికల్లో కూడా కనీస డిపాజిట్లను కూడా సాధించలేక చతికిల పడింది. ఇటువంటి సమయంలో చీరాల మున్సిపల్ ఫలితం కాంగ్రెస్ పార్టీలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. 10 వార్డు స్థానాలతో అక్కడ ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. అధికార పార్టీ తర్వాత రెండో స్థానంలో నిలవడం.. ఎనిమిది వార్డు స్థానాలకు మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పరిమితం కావడంతో.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన కొత్త ఆశలను రేకిత్తించేలా చేస్తోంది. ఒక్క చీరాలలో మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా బలమైన నియోజకవర్గాల్లో బలమైన నేతలను రంగంలోకి దించితే.. కాంగ్రెస్ పార్టీకి గౌరవప్రదమైన ఓట్లు దక్కడం ఖాయం అని చీరాల ఫలితం తేల్చింది.

వారంతా కాంగ్రెస్ వారే..

ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నేతలంతా ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారే. కాంగ్రెస్ లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. రాజశేఖర్ రెడ్డి రూపంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం దొరికింది. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తన సొంత టీమును తయారు చేసుకున్నారు. ఎంతోమంది కొత్త నేతలను సైతం ప్రోత్సహించారు. ఆ అభిమానంతోనే జగన్మోహన్ రెడ్డి వెంట ఎక్కువమంది అడుగులు వేశారు. కానీ ఆయన నిర్ణయాలు పార్టీకి శాపంగా మారాయి. వరుస పరాజయాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలహీనమవుతోంది. అందుకే నేతల్లో చాలా నిరాశ ఎక్కువగా అలుముకుంది. అటువంటి వారిని ఆకర్షించి కాంగ్రెస్ పార్టీలోకి రప్పిస్తే.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. జాతీయస్థాయిలో పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ ఏపీపై దృష్టి పెట్టి.. వైసిపి నేతలను ఆకర్షించి బాధ్యతలు కట్టబెడితే అద్భుత విజయాలు సొంతం చేసుకునే అవకాశం ఉంది. చూడాలి కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఏం చేస్తుందో..

ప్రాజెక్టుల్లో చుక్క నీరు వృథా చేయొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందరం కలిసికట్టుగా పరిస్థితులను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని సీఎం ప్రకటించారు. మూడు రోజుల కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం హకీంపేట, దుద్యాల మండలాల్లో రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్పోను ప్రారంభించారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బీఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్నినో ప్రభావం ఉంటే తెలంగాణలోనే కరవు వచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని రేవంత్ విమర్శించారు. బావబామ్మర్దులు ఊళ్లపై పడి అబద్ధాలు చెబుతారని, వారి మాటలు విని రైతులు నష్టపోవద్దని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. మేడిగడ్డ నుంచి నీళ్లు ఎత్తిపోసుకోకపోవడం వల్లే ఆంధ్రప్రదేశ్కు నీళ్లు వెళ్లాయన్న బీఆర్ఎస్ ఆరోపణల్లో నిజం లేదని సీఎం అన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో 16 టీఎంసీల నీరు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోసుకునే అవకాశం




ఉంటుందని వివరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దించే పరిస్థితి కూడా లేదన్నారు. బీఆర్ఎస్ అవినీతి వల్లే ఈ మూడు బ్యారేజీలు పనిచేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన దేవాదుల, వైఎస్సార్ ప్రారంభించిన ప్రాజెక్టులే ప్రస్తుతం రైతులకు, ఖమ్మం జిల్లాకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పాలమూరు నుంచి గెలిచిన కేసీఆర్ భారీ బడ్జెట్ ఖర్చు చేసినా అక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని రేవంత్ విమర్శించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి పేరు, స్థలం, అంచనాలు మార్చి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ పాలనలోనే కూలిపోయిందని ఆరోపించారు. వచ్చే డిసెంబరులో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు స్పీకర్ అనుమతి కోరుతున్నామని, ఆ సమావేశాల్లో ఎల్నినో, కాళేశ్వరం అంశాలపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం అంచనాలు పెంచడంపై కేటీఆర్ చేస్తున్న విమర్శలకూ సీఎం సమాధానమిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొడంగల్ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. గతంలో ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.2 లక్షలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు రాలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం ఇస్తోందన్నారు. హైదరాబాద్-లగచర్ల ప్రాంతాన్ని ఢిల్లీ-నోయిడా తరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. హకీంపేటలో 250 ఎకరాల్లో ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.కేటీఆర్ వేషభాషలు మార్చుకున్నా ప్రజలు నమ్మరని రేవంత్ ఎద్దేవా చేశారు. గడ్డం పెంచుకున్నంత మాత్రాన తనలా మారలేరని వ్యాఖ్యానించారు. తాను మూడేళ్లుగా గంట కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నానని చెప్పారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని, అబద్ధాలు ప్రచారం చేస్తున్న కుటుంబాన్ని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

సంగారెడ్డి పట్టణ అభివృద్ధే లక్ష్యం.. మౌలిక సదుపాయాలకు పెద్దపీట

రూ.55 లక్షలతో సీసీ రోడ్డు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వివిధ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపాలిటీ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను, 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రారంభించిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత శ్రీశైలం, నర్సమ్మ ప్రసాద్, సంగీత మహేష్, సతీష్ రెడ్డి, వంశీ, శైలేష్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్, రమేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







భారత్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్ నిర్వహిస్తోంది. ఎందుకు భాగ్యనగరం వేదికగా మారనుంది. టెక్నాలజీ, పారిశ్రామిక, సాంస్కృతిక రంగాల్లో గ్లోబల్ హబ్ గా మారుతున్న భాగ్యనగరం అంతర్జాతీయ సదస్సు నిర్వహణకు ముందుకొచ్చింది. సన్నాహాలు కూడా ప్రారంభించింది. నగరంలోని ప్రఖ్యాత హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్ లో సదస్సు జరగనుంది. ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ వేదుకకు సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు నవంబర్ 12 నుంచి 14 వరకు మూడు రోజులపాటు సాగనుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు వంద దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు, వివిధ రంగాల నిపుణులు, పారిశ్రామిక దిగ్గజాలు, విదేశీ రాయబారులు హాజరుకానున్నారు.

గొప్ప వేదికగా..

భారతదేశం సాధిస్తున్న సాంకేతిక పురోగతి, ఆర్థిక వృద్ధి, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచ వేదికపై చాటి చెప్పేందుకు ఈ సమ్మిట్ గొప్ప వేదికగా నిలవనుంది. వివిధ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరచడంతో పాటు.. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీస్ భవిష్యత్తు ఆవిష్కరణలపై ప్రత్యేకంగా చర్చిస్తారు. సదస్సుకు గ్లోబల్ ఇన్వెస్టర్లు, స్టార్టాప్ ఫౌండర్లు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. వారి మధ్య ఒప్పందాలు జరగనున్నాయి.

ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో..

ఈ సదస్సుకు సంబంధించి సన్నాహాలు మొదలయ్యాయి. భారతీయ సంస్కృతి, కలలు మరియు సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి.. విదేశీ అతిథులకు ఈ సదస్సు ద్వారా ఘనస్వాగతం పలకనున్నారు. తెలంగాణ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం రెడీ అవుతోంది. పెట్టుబడులను ఆకర్షించడం కోసం ఈ సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. భద్రత ఏర్పాట్లతోపాటు అతిథుల వసతి, రవాణా సౌకర్యాల కల్పన కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ సదస్సు విజయవంతం కావడం ద్వారా హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పేందుకు సిద్ధపడుతోంది.

ప్రజల జీవితాల్లో దీపావళి కొత్త వెలుగులు నింపాలి

దీపావళిని ఆనందోత్సాహాలతో, సురక్షితంగా జరుపుకోవాలి

ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలి

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇతరులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు.ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు.ఏ కాలంలోనైనా, ఎప్పటికైనా చెడుకు తావు ఉండదని, మంచి చేసే వారికి దైవ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందోత్సాహాలను నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకాంక్షించారు.



GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 ఆదివారం 8-11-2026

హాస్టల్ సరుకుల పంపిణీ పాత పద్ధతిలోనే కొనసాగించాలి

సెంట్రలైజ్డ్ క్యాంటీన్ విధానాన్ని రద్దు చేయాలి

సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజినీకాంత్





సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 07: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు సరుకుల పంపిణీలో ప్రవేశపెట్టిన కేంద్రీకృత విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పద్ధతినే కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజినీకాంత్ డిమాండ్ చేశారు. మార్కెట్ ధరల కంటే రెండింతలు అధిక ధరలకు నాసిరకం సరుకులు సరఫరా చేయడం ఎంతవరకు సమంజసమని ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం సంగారెడ్డిలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ సరుకుల పంపిణీ విధానంలో అనేక లోపాలు ఉన్నాయని విమర్శించారు. మార్కెట్‌లో కారం, పసుపు, పప్పుధాన్యాలు తక్కువ ధరలకు లభిస్తున్నప్పటికీ, ఈ విధానంలో అధిక ధరలు నిర్ణయించి కాంట్రాక్టర్ల వద్దే సరుకులు కొనుగోలు చేయాలని హాస్టల్ వార్డెన్లపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బయట మార్కెట్‌లో రూ. 170కు లభించే నూనె ప్యాకెట్‌కు ఈ విధానంలో రూ. 270కు పైగా చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. కాంట్రాక్టర్లు హాస్టళ్లకు అవసరమైన సరుకులను సకాలంలో, సరిపడా సరఫరా చేయడం లేదని ఆరోపించారు. పాలు, గుడ్లు, కూరగాయలు, చికెన్ వంటి నిత్యావసర వస్తువుల ధరలు ప్రతిరోజూ మారుతుండటంతో వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫలితంగా విద్యార్థులకు పాలు, గుడ్లు, చికెన్ వంటి పౌష్టికాహారం సరైన మోతాదులో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కేంద్రీకృత సరుకుల పంపిణీ విధానాన్ని రద్దు చేయాలని, హాస్టళ్లకు గతంలో మాదిరిగానే సరుకులు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి అర్జున్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



షాలిని సూపర్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 07 : మునుగోడులోని చిట్యాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన షాలిని సూపర్ మార్కెట్ ను ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..షాపు యజమానీ సాంబశివరావు కుటుంభ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు.,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ,వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నకిలీ ఐఫోన్లు అమ్ముతూ మోసం..

ఒకరి అరెస్ట్, మరొకరు పరారీ...



క్రైమ్ మిర్రర్ రాయదుర్గం : నకిలీ ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, ఇయర్‌బడ్స్‌ను ఒరిజినల్‌గా నమ్మించి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న నిందితుడిని రాయదుర్గం పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడిని మలక్‌పేట్ సైద్‌నగర్‌కు చెందిన అల్తమాష్ (26)గా గుర్తించారు. స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ మురాద్‌నగర్. ఈ కేసులో క్రైమ్ నెం. 1267/2026 నమోదైంది.నిందితుడి వద్ద నుంచి 2 ఐఫోన్లు (ఒకటి నకిలీ), 4 నకిలీ ఆపిల్ వాచీలు, 7 నకిలీ ఇయర్‌బడ్స్ స్వాధీనం చేసుకున్నారు.ఈ నేరంలో ఘజియాబాద్‌కు చెందిన మరో నిందితుడు ఆవేష్ ఖాన్ కూడా పాల్గొన్నట్లు తేలింది. అతను పరారీలో ఉండగా గాలింపు కొనసాగుతోంది.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. మాదాపూర్ ఏసీపీ మార్గదర్శకత్వంలో, రాయదుర్గం ఎస్ ఎచ్ ఓ పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె. రామిరెడ్డి, క్రైమ్ సిబ్బంది ఈ కేసును ఛేదించారు.

నిర్లక్ష్యం - నిర్వహణ లోపంతో కార్మికుడు మృతి







క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన చిలుకమర్రి ముత్తయ్య గత 5 సంవత్సరాలుగా మాచర్లకు చెందిన ఓబుల్ రెడ్డి యజమాని వద్ద బోరుబావి లారీ డ్రైవర్ కం డ్రిల్లర్ గా పని చేస్తున్నాడు, అదే క్రమంలో తేదీ 06-11-2026 శుక్రవారం సాయంత్రం సుమారు 5 గంటలకు సమయంలో అదే ప్రాంతానికి చెందిన రేకులారం గ్రామంలో నరసింహ నాయక్ అనే రైతు పొలంలో డ్రిల్లింగ్ పనులు ప్రారంభించగా నిర్వహణ లోపం వల్ల, డ్రిల్లింగ్ రింగ్ అకస్మాత్తుగా వచ్చి తలకు బలంగా తగలడం వల్ల ముత్తయ్య అక్కడి కక్కడే మృతి చెందాడు, తోటి కార్మికుల ద్వారా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, మృతుడిని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు, నిర్లక్ష్యానికి కారణమైన యజమాని ఓబుల్ రెడ్డి పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తనకు, తనకుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని మృతుడి భార్య చిలుకమరి యాదమ్మ పిర్యాదు మేరకు నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సమచారం తెలియజేశారు.

నిలిపి ఉంచిన బొలెరో పికప్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన బస్సు

టమోటా లోడ్‌తో సహా వాహనం ధ్వంసం.. తృటిలో తప్పించుకున్న డ్రైవర్



మందమర్రి టౌన్ నవంబర్ 07 క్రైమ్ మిర్రర్: మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన మహీంద్రా బొలెరో పికప్ వ్యాన్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన బస్సు బలంగా ఢీకొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రమాదంలో పికప్ వ్యాన్ తీవ్రంగా దెబ్బతినడంతో పాటు అందులోని టమోటా లోడ్ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయని అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమిత్ చౌహాన్ తన మహీంద్రా బొలెరో పికప్ వ్యాన్ నంబర్ ఎంపి 28 జెడ్ఈ 3391లో టమోటా లోడ్‌తో ప్రయాణిస్తుండగా, మందమర్రి సమీపంలో వ్యాన్ వెనుక ఎడమవైపు టైరు ఉడిపోయిందని దీంతో ఆయన వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి, టార్చ్‌లైట్ సహాయంతో టైర్‌ను పరిశీలిస్తుండగా ఇదే సమయంలో బెల్లంపల్లి నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న బస్సు నంబర్ ఎంపీ 41 పి 7770 వేగంగా వచ్చి పికప్ వ్యాన్‌ను వెనుక నుంచి ఢీ కొట్టిందని అన్నారు. ఈ ఘటనలో పికప్ వ్యాన్ వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైందని వ్యాన్‌లో ఉన్న టమోటాలన్నీ రోడ్డుపై పడిపోవడంతో బాధితుడికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రమాద సమయంలో డ్రైవర్ అమిత్ చౌహాన్ వాహనం పక్కన ఉండటంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారని పేర్కొన్నారు.బస్సు డ్రైవర్ పఠాన్ గఫూర్ ఖాన్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి అని అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగిందని తెలిపారు.బాధితుడి ఫిర్యాదు మేరకు బిఎన్ఎస్ సెక్షన్ 281 కింద క్రైమ్ నంబర్ 266/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.



పోలీస్ అధికారులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్...

క్రైమ్ మిర్రర్ : సైబరాబాద్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పోలీస్ అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మియాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ జయరామ్, ఎస్ఐ నరసింహారెడ్డి, మాదాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు, మాదాపూర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్ సీఐ, మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పండుగ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపరాజు శ్రీనివాసరావు, రాహుల్ చౌదరి, లక్ష్మణ్, రాజేష్, అభి, నరేందర్ రెడ్డి, నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సందడితో గాంధీజీ లో ఘనంగా దీపావళి వేడుకలు

ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ దీపావళి

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి

ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



క్రైమ్ మిర్రర్,నాంపల్లి: ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ దీపావళి అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం ముందస్తుగా నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాలలో విద్యార్థులు దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొనగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. దీపావళి పండుగ విశిష్టత, ప్రాముఖ్యతను డాక్టర్ కోడి శ్రీనివాసులు విద్యార్థులకు వివరించారు. చీకటిపై వెలుగులు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ దీపావళి అని తెలిపారు. లక్ష్మీదేవి కొలువై ఉండే పవిత్రమైన రోజు అన్నారు. విద్యార్థులు దీపాలు వెలిగిస్తూ, ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చదువుతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల ఉత్సాహం, సందడితో పాఠశాలలో దీపావళి వేడుకలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ మద్ది వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం....

పాల్గొన్న హోప్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్...



క్రైమ్ మిర్రర్ : చందానగర్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 209వ వారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం గంగారంలోని ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లకు కడుపునిండా అన్నప్రసాదం వడ్డించారు. గత 209 వారాలుగా ఆగకుండా ప్రతి వారం అన్నప్రసాదం వితరణ చేస్తూ ఫౌండేషన్ రికార్డు సృష్టిస్తోంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి అన్నది ఎవరికీ ఉండకూడదనే సంకల్పంతో ఈ అన్నప్రసాద యాత్రను ప్రారంభించామని, భగవంతుని ఆశీస్సులతో 209 వారాలకు చేరుకుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు....

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ చేసిన మిరియాల ప్రీతమ్ దంపతులు...

క్రైమ్ మిర్రర్ చందానగర్: చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్, ఆయన సతీమణి యామిని దివ్య పాఠశాలకు చేరుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.దీపావళి సందర్భంగా విద్యార్థులకు క్రాకర్స్ కూడా అందజేసి సంతోషాన్ని పంచుకున్నారు. చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పరదేశి నాయుడు, జమీర్, చింటూ, త్రిలోచన్, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, పద్మజ, అఖిల, అంగన్‌వాడీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



బీసీ బిడ్డ సుంకరి బిక్షం గౌడ్ కి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కోరా: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





పదవీ విరమణ సహజం.. సమాజ సేవలో ముందుండాలి

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ఘనంగా పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సుంకరి బిక్షం గౌడ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం

పాల్గొన్న ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యే

పాఠశాలల బలోపేతానికి విశేష కృషి

మునుగోడు క్రైమ్ మిర్రర్ నవంబర్ 07 : ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైన ఘట్టమని, అయితే ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొందినప్పటికీ సమాజానికి సేవ చేయాలనే తపనను కొనసాగించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో గల పీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మునుగోడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ , నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,డిసిసిబి మాజీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుంకరి బిక్షం గౌడ్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, ఆయన ఉపాధ్యాయ జీవితంలో అందించిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడిగా, సంఘ నాయకుడిగా సుంకరి బిక్షం గౌడ్ విద్యారంగానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. మూడు దశాబ్దాలకు పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బిక్షం గౌడ్ కుటుంబ సభ్యులకు, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, అభిమానులు,పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుంకరి బిక్షం గౌడ్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.మునుగోడు మండల విద్యాధికారి తల్లమల్ల మల్లేశం, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, విద్యాధికారులు , పిఆర్టియు నాయకులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

సీఎంసీ కమిషనర్ జి. సృజన.....

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పార్కులను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ జి. సృజన తెలిపారు. శనివారం రోజు సీఎంసీ ప్రధాన కార్యాలయం లో కమిషనర్ విలేఖరుల తో మాట్లాడుతూ సీఎంసీ పరిధిలో మొత్తం 770 కాలి స్థలాలు ఉన్నాయని, అవి కబ్జా కాకుండా 300 స్థలాలకు ప్రహరీ గోడలు నిర్మించామని, ఇంకా 470 స్థలాలకు గోడలు కట్టాల్సి ఉందని, వాటిని పార్కులుగా మారుస్తామన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, సీనియర్ సిటిజన్లకు విశ్రాంతి సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇటీవల పార్కుల అభివృద్ధి పనులను పరిశీలించిన ఆమె, పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.


వర్క్ ఫ్రమ్ పార్క్ కార్యక్రమానికి శ్రీకారం.....

పార్కుల్లో వాకింగ్ ట్రైం అయిపోయాక కాలిగా ఉంచ కుండా సాఫ్ట్‌వేర్ నిపుణుల కోసం చైర్లు, బెంచీలు ఏర్పాటు చేసి వై ఫై సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఇది సక్సెస్ అయితే అన్ని డివిజన్లలో అమలు చేస్తామన్నారు.పార్కుల నిర్వహణ ఖర్చుల కోసం నామా మాత్రపు రుసుం వసూల్ చేస్తామన్నారు.

అభివృద్ధి పనులు పూర్తయిన చోట బోర్డులు ఏర్పాటు చేస్తాం.....

పారదర్శకత కోసం పెద్దవైనా, చిన్నవైనా సరే అభివృద్ధి పనులు పూర్తయిన చోట అవి చేసిన కాంట్రాక్టర్ చేత వాటి నాణ్యత ను తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేస్తామని, వాటిపై పనుల విలువ, అధికారి పేరు తో పాటు ప్రజలు పిర్యాదు చేయడం కోసం క్యూ ఆర్ కోడ్





ను పెడతామన్నారు. రీ సైక్లింగ్ ప్లాస్టిక్ తో బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేసి,చెత్తను కూడా రీ సైక్లింగ్ చేస్తామన్నారు. ఎల్ నినో ప్రభావాన్ని సృష్టిలో పెట్టుకొని మొక్కలకు, నిర్మాణాలకు ఇతర అవసరాలకు రీ సైక్లింగ్ వాటర్ నే ఉపయోగించాలని బిల్డర్లకు హెచ్చరించాని, తాము కూడా అవే వాటర్ ను వాడుతున్నామన్నారు. పార్కులోను, బోర్లు ఉన్న చోట నీటి సంపులను నిర్మిస్తామన్నారు. ప్రతీ నిర్మాణ ప్రదేశంలో ఇంకుడు గుంతలు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చికెన్ వేస్టేజీలను సేకరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


విద్యార్థుల భాగస్వామ్యం.....

సీఎంసీ పట్టణ ప్రణాళికలో విద్యార్థుల భాగస్వామ్యం పట్టణ అభివృద్ధి ప్రణాళికలో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 'చైల్డ్ ఫ్రెండ్లీ సీఎంసీ' కార్యక్రమాన్ని చేపడుతోందనీ. యునిసెఫ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు, యువత పాఠశాలల పిల్లలతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలు, అవసరాలు, సూచనలను తెలుసుకోనున్నట్లు తెలిపారు.సీఎంసీ పరిధిలోని 76 వార్డులకు కనీసం 152 మంది రిసోర్స్ పర్సన్లను గుర్తించి, పిల్లల అభిప్రాయాలను పట్టణ ప్రణాళికలో భాగస్వామ్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 20 నుంచి 23 వరకు 'లిజనింగ్ టు చిల్డ్రన్' కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. పిల్లలకు అనుకూలమైన, సురక్షితమైన నగర నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు ప్రత్యేక చర్యలు.....

సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి పోలీసులు, వేరే దేశాల ప్రతినిధుల సలహాలు తీసుకొని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జంక్షన్ ల వద్ద వన్ వే రూప్ లను నిర్మిస్తామని తెలిపారు. కొబ్బరి బోండాల ను సేకరించి వాటి తో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి వాటిని ఏ విధంగా వినియోగించే విషయాన్ని ఆలోచిస్తున్నామన్నారు. రైటింగ్ విషయంలో సీఎంసీ కి ఏ ప్లస్ గ్రేడింగ్ రావడం చాలా సంతోమని, దీన్ని ఇలాగే కొనసాగించేలా తమ సిబ్బందికి సూచిస్తామని తెలిపారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్, మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు. డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

గ్రామసభలో వార్డు సభ్యుడిపై దాడి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

న్యాయం చేయాలని ఎంపీడీవోకు వార్డు సభ్యుడు కటికే యాదిలాల్ వినతి

క్రైం మిర్రర్ కుల్కచర్ల:వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా చోటుచేసుకున్న దాడి ఘటనపై వార్డు సభ్యుడు కటికే యాదిలాల్ అధికారులను ఆశ్రయించారు.తనపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం చౌడాపూర్ మండల ఎంపీడీవో ఇన్‌చార్జి వెంకన్న గౌడ్‌కు ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ నెల 5వ తేదీ గురువారం స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో మాజీ సర్పంచ్ హయాంలో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల విషయంపై కాంట్రాక్టర్ మనోహర్ రెడ్డి చర్చిస్తున్న సమయంలో వార్డు సభ్యుడు కటికే యాదిలాల్ వీడియో తీస్తుండగా,వీడియో ఎందుకు తీస్తున్నావంటూ సర్పంచ్ భర్త ఆయనపై దాడి చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.గ్రామసభ అనేది ప్రజా సమస్యలపై చర్చించేందుకు,గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను పారదర్శకంగా ప్రజల ముందు ఉంచేందుకు నిర్వహించే వేదిక. అలాంటి ప్రజాస్వామ్య వేదికపైనే ప్రజా ప్రతినిధిపై దాడి జరగడం ఆందోళనకరమని వార్డు సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాప్రతినిధిగా గ్రామసభలో జరుగుతున్న విషయాలను తెలుసుకునే, ప్రశ్నించే హక్కు తనకు ఉందని,ఆ హక్కుకు భంగం కలిగించేలా వ్యవహరించిన వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి బాధిత వార్డు సభ్యుడికి న్యాయం చేయాలని,గ్రామసభల్లో ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించాలని స్థానికంగా కోరుతున్నారు.



నిరుపేద పిల్లలకు దీపావళి కిట్ల పంపిణీ



క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద పిల్లలకు దీపావళి కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. "ఒక చిన్నారి -- ఒక చిరునవ్వు -- ఒక వెలుగు" అనే నినాదంతో కార్యక్రమాన్ని చేపట్టారు. పండుగను ఆనందంగా జరుపుకునే ఆర్థిక స్థోమత లేని కుటుంబాలకు చెందిన 30 మంది చిన్నారులను ట్రస్ట్ ప్రతినిధులు గుర్తించగా ఈ కార్యక్రమానికి మంగపేట ఎస్ఐ మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై గుర్తించిన 30 మంది పిల్లలకు పండుగ కానుకగా దీపావళి కిట్లను అందజేశారు.అనంతరం ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఈ కిట్‌లో ఒక స్వీట్, ఒక పండు మరియు కాకర్వత్తులు ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. పండుగ వేళ పేద పిల్లల ముఖాల్లో ఆనందం నింపేందుకే ఈ సాయం చేసినట్లు పేర్కొన్నారు.అందరూ ఈ దీపావళి పండుగను కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని కోరారు.బాణాసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఎస్ఐ అభినందనలు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంగపేట ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో ఉన్న పేదవారికి తోడ్పాటు అందించడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.దీపావళిని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా తగిన జాగ్రత్తలతో జరుపుకోవాలని మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు గంగుల చంటి, విరన్, కార్యదర్శి భాస్కర్, ప్రచార కార్యదర్శి మహమ్మద్ ఖాజా, ఎడ్లపల్లి సాయి, నిమ్మల నరేష్, మావిలా నాగరాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రావణ్, భూక్యా రవి, గోలి విద్యాసాగర్, సాధనపాలి సాంబశివరావు, కర్రె లక్ష్మణ్, తోగారు సురేష్, బూర సాయి, బూర గణేష్, ఉడుగులా మణిదీప్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి పీఏసీఎస్ పాలకవర్గాలు కృషి చేయాలి: చల్లా వంశీచంద్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్): పీఏసీఎస్ పాలకవర్గాలు సమన్వయంతో ముందుకు సాగుతూ రైతుల శ్రేయస్సుకు పాటుపడాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గూడూరు శ్రీనివాస్ రెడ్డి శనివారం టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, డీసీసీ ప్రధాన కార్యదర్శి చేగూరి వెంకటేష్‌లతో కలిసి హైదరాబాద్‌లోని చల్లా వంశీచంద్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డిని వంశీచంద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఏసీఎస్ పాలకవర్గాలపై రైతు సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక బాధ్యత ఉందన్నారు. రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించి సాగులో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు చేరవేయాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 8-11-2026



పాల్వాయి గోవర్ధన్ రెడ్డి తనయుడి అప్పులతో బాధితుడి ఆత్మాహత్యా యత్నం

చండూరు, క్రైమ్ మిర్రర్: నల్లగొండ జిల్లా చండూరు మండలం ఇడికుడ గ్రామంలో దివంగత రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి తనయుడి అప్పుల వివాదం చివరకు ఆత్మహత్యాయత్నానికి దారితీసింది. బాధితుడు బోయపల్లి స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డి, అతని అనుచరుడు శ్రీనివాసరావు తన వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారు. అయితే, ఎంతకాలమైనా తీసుకున్న నగదును తిరిగి ఇవ్వకపోగా, బాధితుడు డబ్బుల కోసం నిలదీస్తే "చస్తే చావు.. ఇచ్చేది లేదు" అంటూ తీవ్రంగా బెదిరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన బోయపల్లి స్వామి, శ్రవణ్ కుమార్ రెడ్డి ఇంటి ముందే పురుగుల మందు తాగి కుప్పకూలిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న స్వామిని గుర్తించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.మరోవైపు, గత సర్పంచ్ ఎన్నికల సమయంలో శ్రీనివాసరావు సహకారంతో శ్రవణ్ కుమార్ రెడ్డి గ్రామంలో సుమారు కోటి యాభై లక్షల రూపాయల వరకు అప్పులు చేసినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆ ఎన్నికల్లో భారీగా ఖర్చు చేసి ప్రస్తుతం శ్రవణ్ రెడ్డి భార్యనే ఇడికూడ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. గ్రామంలో పలువురి వద్ద అప్పులు తీసుకుని తిరిగి ఇవ్వకుండా వేధిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్--టీచర్స్ సమావేశం



క్రైమ్ మిర్రర్ పుల్కాచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్--టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతిని తెలియజేసే సమగ్ర ప్రగతి పత్రం (ప్రోగ్రెస్ కార్డులను) విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల అభ్యసన పురోగతిని తల్లిదండ్రులు తెలుసుకునేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పలు ఆనంద్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఈ ప్రగతి పత్రాలు అందించడం ద్వారా వారికి భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాపురం శకుంతల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోస్గి సంతోష పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య విద్యార్థుల తల్లిదండ్రులు కొండ భీమమ్మ, నరసమ్మ, రేణుక, శ్యామలమ్మ, లక్ష్మి, చెన్నమ్మ, అనిత, శిరీష, సోనీ, రేణుక, గీత, మంజుల, లలిత, లక్ష్మి, హంసమ్మ, అనిత, సత్యమ్మ, రఘు, అంజయ్య, కేశవులు, బాబు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎస్ బ్యూటీ వరల్డ్ 'లక్కీడ్రా'

విజేతలకు బహుమతుల ప్రదానం

ఎస్.హెచ్.ఓ అఖిల చేతుల మీదుగా నగదు బహుమతులు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 07: కొత్తగూడెం 55వ డివిజన్ సురక్ష హాస్పిటల్ వీధిలోని 'ఎస్.ఎస్ బ్యూటీ వరల్డ్ అండ్ బొటీక్' నిర్వాహకురాలు సుమ ఆధ్వర్యంలో దసరా నుండి దీపావళి వరకు ఫేషియల్ సేవలు పొందిన మహిళా కస్టమర్ల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆఫర్ల లక్కీ డ్రా కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా లక్ష్మీదేవిపల్లి ఎస్. హెచ్.ఓ అఖిల ఈ కార్యక్రమానికి లక్ష్మీదేవిపల్లి ఎస్. హెచ్.ఓ అఖిల ముఖ్య అతిథిగా హాజరై లక్కీ డ్రా తీసి, విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళలు వ్యాపార రంగంలో రాణిస్తూ కస్టమర్లను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎస్. హెచ్.ఓ అఖిల పేర్కొన్నారు.

విజేతల వివరాలు

మొదటి బహుమతి (రూ. 4,000): పద్మ శ్రీ

రెండవ బహుమతి (రూ. 3,000): స్వప్న

మూడవ బహుమతి (రూ. 2,000): ప్రియా ?ఈ కార్యక్రమంలో ప్రముఖ యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు అనిత వెస్లీ, అంజూరాజు, శైలజ, స్వప్న, తాటి అనిత తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌కు అడ్డుకట్ట

14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకాతో గర్భాశయ క్యాన్సర్ నివారణ

30 ఏళ్లు దాటిన వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంలో డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచన



మంచిర్యాల నవంబర్ 7 (క్రైమ్ మిర్రర్) : క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడంతోపాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నవంబర్ 7న మంచిర్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు మాతా శిశు సంరక్షణ విభాగం సంచాలకుడు డాక్టర్ కుమారస్వామితో కలిసి టీకాల కార్యక్రమాన్ని, క్యాన్సర్ నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. 14 ఏళ్లు నిండిన బాలికలకు వైద్యుల సూచన మేరకు హెచ్‌పీవీ టీకా ఇప్పించడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నోటిలో పుండ్లు తగ్గకపోవడం, శరీరంలో గడ్డలు ఏర్పడటం, కారణం లేకుండా బరువు తగ్గడం, అసాధారణ రక్తస్రావం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.పొగాకు, గుట్కా, ఖైనీ, ధూమపానం, మద్యపానం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం ద్వారా వ్యాధుల ముప్పును తగ్గించుకోవచ్చన్నారు. ముఖ్యంగా చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని సూచించారు.

టీకాల పంపిణీకి ప్రత్యేక చర్యలు

జాతీయ ఆరోగ్య మిషన్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది నిరసనలో ఉన్నప్పటికీ జిల్లాలో టీకాల కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. చిన్నారులు, గర్భిణులకు నిర్దిష్ట సమయంలో టీకాలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సకాలంలో టీకాలు ఇప్పించి వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్ఫురణ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, అల్లాడి శ్రీనివాస్, దూప్‌సింగ్, ఆర్ఎస్ పద్మ, శ్రీనివాస్, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, నర్సింగ్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

దీపావళి టపాసుల విక్రయాల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి

లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు

అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ ఎస్సై చలికంటి నరేష్



క్రైమ్ మిర్రర్,హుజూర్‌నగర్: దీపావళి పండుగను పురస్కరించుకుని పట్టణంలో టపాసుల విక్రయాలు నిర్వహించే వ్యాపారులు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హుజూర్‌నగర్ ఎస్సై చలికంటి నరేష్ సూచించారు. దీపావళి సందర్భంగా తాత్కాలిక అనుమతులు పొందిన విక్రయదారులు మాత్రమే టపాసుల స్టాల్లను ఏర్పాటు చేసి విక్రయాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఎవరూ టపాసుల విక్రయాలు నిర్వహించరాదని సూచించారు.టపాసుల విక్రయ కేంద్రాల వద్ద అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వ్యాపారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు. స్టాళ్ల వద్ద ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా టపాసుల విక్రయ కేంద్రాల పరిసరాల్లో అగ్నిప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు టపాసుల కొనుగోలుకు వచ్చే అవకాశం ఉన్నందున విక్రయదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్టాళ్ల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పండుగ వేళ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టపాసుల విక్రయదారులు తాత్కాలిక లైసెన్సులకు సంబంధించిన నిబంధనలను పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలని ఎస్సై చలికంటి నరేష్ కోరారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవించినా, అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇందుకోసం 112, 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. ప్రజలు, వ్యాపారులు పోలీసుల సూచనలను పాటిస్తూ దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. పండుగ సంబరాల సమయంలో భద్రత విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి: కాంగ్రెస్ నేతలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్): ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాడ్గుల పీఏసీఎస్ చైర్మన్ యాచారం వెంకటేశ్వర్లు గౌడ్‌లను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసం వద్ద కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్లు రైతుల సంక్షేమం, అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి శంకర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, చేకూరి వెంకటేష్, గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, అజీమ్, ఆరిఫ్, మిట్టపల్లి అంజయ్య, బాల్ రెడ్డి, మంగ్లీ రాములు, శ్రీశైలం, విజయమ్మ, సంపత్, రాములు, మహేందర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.





ఎస్ఎస్ఆర్ హైస్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



ముసుగోడు క్రైమ్ మిర్రర్ : ముసుగోడు మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్‌లో దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని దీపావళి సంబరాలను జరుపుకున్నారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నరకాసురుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు దీపావళి పండుగ విశిష్టతను, చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని వివరించారు. ప్రతి ఒక్కరూ పండుగలను ఆనందోత్సాహాలతో పాటు సురక్షితంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించిన దీపావళి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.


అక్రమార్కులు అక్రమాలకు పాల్పడితే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది
అధికారులు అలసత్వం వహిస్తే క్రైమ్ మిర్రర్ తట్టి లేపుతుంది

దీపావళి కానుక పేరుతో “లోటస్” కార్మికుల ప్రాణాలతో చెలగాటం

కార్మికుల చెమటతో లాభాలు.. కానుకల పేరుతో గడువు దగ్గరపడిన చాక్లెట్లా?

- పేద కార్మికుల కుటుంబాల ఆరోగ్యానికి విలువ లేదా?
- దీపావళి కానుక ఇస్తున్నారా? లేక ఓల్డ్ స్టాక్‌ను ఖాళీ చేస్తున్నారా?
- కార్మికుల పిల్లలకు ఇచ్చే చాక్లెట్ల విషయంలోనూ ఇంత నిర్లక్ష్యమా?
- సామాజిక సేవ పేరుతో పాత సరుకును అంటగట్టడం ఎంతవరకు సమంజసం?
- 300 కుటుంబాల ఆరోగ్యంతో చెలగాటమాడే అధికారం ఎవరిచ్చారు?
- కార్మికులు అడిగింది కానుకలు కాదు.. గౌరవం, భద్రత!
- పండుగ కానుకలోనూ నాణ్యతకు తిలోదకాలా?
- చాక్లెట్లు తిని ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిది? యాజమాన్యం సమాధానం చెప్పాలి!
- కార్మికులంటే అంత చులకనా? పేదల ప్రాణాలంటే లెక్క లేదా?
- గడువు దగ్గరపడిన చాక్లెట్లను కానుకగా ఇవ్వడం ఏ రకమైన సామాజిక సేవ?
- గడువు ముగియడానికి వారం రోజులే ఉన్న చాక్లెట్ల పంపిణీ
- లోటస్ యాజమాన్యంపై కార్మికుల ఆరోపణలు
- 300 కుటుంబాలను రిస్కులోకి నెట్టారా? ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ ఏదీ?
- ఫుడ్ సేఫ్టీ అధికారులు మేల్కొనేది ఎప్పుడు?
- కార్మికుల శ్రమతో పరిశ్రమలు లాభాలు ఆర్జిస్తాయి
- అదే కార్మికుల కుటుంబాలకు ఇచ్చే దీపావళి కానుకల్లో నాణ్యత కూడా పాటించరా?
- పండుగ కానుక పేరుతో గడువు దగ్గరపడిన చాక్లెట్లు పంపిణీ చేశారన్న ఆరోపణలపై లోటస్ యాజమాన్యం సమాధానం చెప్పాలి!”







హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: పండుగ వేళ కార్మికుల కుటుంబాల్లో ఆనందం నింపాల్సిన దీపావళి కానుకలు వివాదానికి దారితీశాయి. కార్మికులకు పండుగ కానుకగా పంపిణీ చేసిన చాక్లెట్ల గడువు తేదీలు సమీపంలో ఉండటంపై లోటస్ పరిశ్రమ యాజమాన్యంపై కార్మికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. మరో వారం రోజుల్లో గడువు ముగియనున్న చాక్లెట్లను సుమారు 300 మంది కార్మికుల కుటుంబాలకు పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పేద కార్మికుల కుటుంబాల ఆరోగ్యంతో యాజమాన్యం చెలగాటమాడుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..దీపావళి పండుగ సందర్భంగా కార్మికులకు స్వీట్లు, చాక్లెట్లు అందించడం సాధారణంగా ఆనందకరమైన విషయం. అయితే ఆ కానుకల నాణ్యత, వినియోగ గడువు విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని కార్మికులు పేర్కొంటున్నారు. కానీ లోటస్ పరిశ్రమలో పంపిణీ చేసిన చాక్లెట్ల వినియోగ గడువు మరో వారం రోజుల్లోనే ముగియనుందని, ఇలాంటి ఉత్పత్తులను కార్మికుల కుటుంబాలకు కానుకగా ఇవ్వడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీస్తున్నారు.పరిశ్రమలో నిల్వ ఉన్న పాత సరుకును తొలగించుకునేందుకు దీపావళి పండుగను అవకాశంగా ఉపయోగించుకున్నారా అనే అనుమానాలను కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో విక్రయించడానికి గడువు దగ్గరపడిన చాక్లెట్లను కార్మికులకు ఉచితంగా పంపిణీ చేసి, దానికి సామాజిక సేవ అనే ముసుగు వేస్తున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారు. పుట్నాలు, బెల్లం పంచినట్లు గడువు ముగియడానికి కొద్ది రోజులే ఉన్న చాక్లెట్లను పంపిణీ చేయడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు..సుమారు 300 మంది కార్మికులకు అందించిన చాక్లెట్లను వారి కుటుంబ సభ్యులు, పిల్లలు కూడా తినే అవకాశం ఉందని కార్మికులు చెబుతున్నారు. అలాంటప్పుడు వాటి నాణ్యత, నిల్వ పరిస్థితులు, వినియోగ గడువు గురించి పూర్తి సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ చాక్లెట్లు తిన్న తర్వాత ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీస్తున్నారు. పేద కార్మికుల కుటుంబాలే కదా, ఏది ఇచ్చినా తీసుకుంటారనే నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..కార్మికులు పరిశ్రమ అభివృద్ధికి శ్రమిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, వారికి ఇచ్చే కానుకలు కూడా గౌరవప్రదంగా, నాణ్యమైనవిగా ఉండాలని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. కానుక ఇవ్వడం కంటే ఇచ్చే వస్తువు నాణ్యత ముఖ్యమని చెబుతున్నారు. కార్మికులు ఎవరూ యాజమాన్యాన్ని చాక్లెట్లు, బహుమతులు ఇవ్వాలని అడగలేదని, ఇస్తే నాణ్యమైనవి ఇవ్వాలి కానీ గడువు సమీపించిన ఉత్పత్తులను అంటగట్టడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. చాక్లెట్ల తయారీ, నిల్వ, పంపిణీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించాలని కార్మికులు కోరుతున్నారు. పరిశ్రమలో వారం రోజుల్లో గడువు ముగియనున్న చాక్లెట్లు ఎలా నిల్వ ఉన్నాయనే విషయాన్ని పరిశీలించాలని, వాటి తయారీ తేదీ, వినియోగ గడువు, బ్యాచ్ వివరాలు, నిల్వ పరిస్థితులపై తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీపావళి కానుక పేరుతో కార్మికుల కుటుంబాలకు పంపిణీ చేసిన చాక్లెట్ల వ్యవహారంపై లోటస్ యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. చాక్లెట్ల పంపిణీపై వచ్చిన ఆరోపణలను సంబంధిత అధికారులు విచారించి, నిబంధనల ఉల్లంఘన జరిగిందని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పండుగ కానుకలు కార్మికుల ఇళ్లలో సంతోషం నింపాలి తప్ప ఆందోళనకు కారణం కాకూడదని వారు పేర్కొంటున్నారు.

గొల్లపల్లిలో ఎక్సైజ్ ‘స్టిక్కర్’ రాజ్యాంగం.. అధికారుల వకాల్తాపై సర్వత్ర విమర్శలు!

“మా మండల వైన్స్ నుంచే కొనాలి.. లేదంటే కేసులు!” అని అధికారుల అనధికార హుకుం.

రంగదమునిపల్లిలో తనిఖీల పేరిట వెలుగు చూసిన వివాదాస్పద వ్యవహారం.

బెల్ట్ షాపుల పేరుతో సాగుతున్న దోపిడీ..

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): అక్రమ మద్యం విక్రయాలను, బెల్ట్ షాపులను అణచివేయాల్సిన ఎక్సైజ్ యంత్రాంగం.. నేరుగా వైన్స్ సిండికేట్‌కు ఏజెంట్లుగా మారుతుందనడానికి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటనే నిదర్శనంగా నిలుస్తోంది. మండలంలోని రంగదమునిపల్లి గ్రామంలో తనిఖీల పేరిట వెళ్లిన ఎక్సైజ్ శాఖ సర్కిల్ స్థాయి అధికారులు, స్థానిక బెల్ట్ షాప్ నిర్వాహకులతో మాట్లాడిన సంభాషణ సంచలనం సృష్టిస్తున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా ఒత్తిళ్లు..

“బెల్ట్ షాప్ నిర్వహకులు గొల్లపల్లి మండలంలోని వైన్ షాప్ నుండి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని, పక్క మండలాల నుండి తక్కువ ధరకు తెస్తే కేసులు పెట్టి రిమాండ్‌కు పంపుతాం” అంటూ అధికారులు స్వయంగా



హుకుం జారీ చేయడం గమనార్హం. అసలు బెల్ట్ షాపుల నిర్వహణే చట్టవిరుద్ధమైనప్పుడు, ఫలానా షాపులోనే మద్యం కొనాలని అధికారులు ఒత్తిడి చేయడం వెనుక పెద్ద ఎత్తున సిండికేట్ ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

స్టిక్కర్ల దందాకు పరోక్ష అభయహస్తం..

వైన్ షాపు నిర్వాహకులు ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా సీసాలపై సొంత స్టిక్కర్లు వేసి,(ఏం ఆర్ పి) కంటే అధిక ధరలకు అమ్ముతున్నా అధికారులు పట్టించుకోకపోగా.. ఆ స్టిక్కర్లే ప్రామాణికంగా ఉండాలని పరోక్షంగా హెచ్చరించడంపై స్థానికులు మండిపడుతున్నారు. పక్క మండలాల నుంచి తక్కువ ధరకు తెచ్చుకుంటే ఈ స్టిక్కరింగ్ ఆధారంగా బెదిరింపులకు పాల్పడుతున్న వైనంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్..

చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత గల అధికారులే ఇలా సిండికేట్‌కు వకాల్తా పుచ్చుకోవడం పట్ల గ్రామీణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ ఉన్నతాధికారులు మరియు విజిలెన్స్ శాఖ తక్షణమే స్పందించి, గొల్లపల్లి మండలంలో జరుగుతున్న ఈ అక్రమ స్టిక్కరింగ్ దందాపై మరియు అధికారుల తీరుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎలినినో ప్రభావంపై మహిళా సంఘాల అవగాహన

నీటి పొదుపే భవిష్యత్తుకు భరోసా..

ఇంకుడు గుంతల నిర్మాణానికి గ్రామస్థులకు సూచన

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): రాబోయే రోజుల్లో ఎలినినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని రాజాపేట తండా గ్రామ సర్పంచ్, కొడాల వెంకట్ రెడ్డి, బీడీఎస్పీ కే. విజయ సూచించారు. మర్రిగూడ మండలం రాజాపేట తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో, శనివారం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎలినినో ప్రభావం, నీటి కొరతపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే నీటిని వినియోగించాలని, ప్రతి ఇంట్లో నీటి పొదుపు అలవాటుగా మారాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు విబిజి. రామ్జీ పథకం ద్వారా, ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. నీటి



సంరక్షణలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని, గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ నీటి పొదుపు చర్యలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, వీవోఏ కల్పన, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు బయలుదేరిన శివరాంపల్లి సన్నిధాన స్వాములు



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లిలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. శివాంజనేయ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శివరాంపల్లి సన్నిధాన స్వాములు మహా పాదయాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణలు, భక్తి భావంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వేణు గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్రకు సంబంధించిన గురుస్వాములు, శివరాంపల్లి సన్నిధాన స్వాములు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మహా పాదయాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో భక్తులందరూ ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు ఎదురుకాకుండా తమ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని గురుస్వాములు ఆకాంక్షించారు. అయ్యప్ప దీక్షలో భక్తి, నియమ నిష్ఠలు, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు గురుస్వామితో పాటు పలువురు గురుస్వాములు, శివరాంపల్లి సన్నిధాన స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొని పాదయాత్రకు శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 8-11-2026
7



కళ్యాణలక్ష్మి చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన భద్రాచలం ఎమ్మెల్యే.

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 07: భద్రాచలం రైతు వేదికలో శనివారం కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి 36 చెక్కులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, వార్డు సభ్యులు, తహసీల్దార్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల అరెస్ట్...

10 కేసుల ఛేదన -- రూ.27.51 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 07 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణ పరిధిలో గత ఏడాది కాలంగా తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేసి మొత్తం 10 దొంగతనం కేసులను ఛేదించినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జేకే కాలనీ, సుభాష్ నగర్, ఆజాద్ నగర్, బెంగల్ రావు కాలనీ తదితర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు మొత్తం 10 దొంగతనం కేసుల్లో తమ నేరాలను అంగీకరించారు. అరెస్టయిన నిందితులు లోద్ విశాల్ కుమార్ (14వ నంబర్ బస్తీ, ఇల్లందు), గౌతమ్ లోద్ (15వ నంబర్ బస్తీ, ఇల్లందు), కోరి కల్యాణ్ (15వ నంబర్ బస్తీ, ఇల్లందు)గా గుర్తించారు.నిందితుల నుంచి 165 గ్రాముల బంగారం, 2 కిలోల 205 గ్రాముల వెండి, ఒక ల్యాప్‌టాప్, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ రూ.23,10,000/- కాగా, వెండి విలువ రూ.4,41,000/- మొత్తం రూ.27,51,000/- విలువైన బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన ముగ్గురు నిందితులను ఈరోజు న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.ఈ కేసుల ఛేదనలో ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, సీఐ సురేష్ మరియు ఇల్లందు పోలీస్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు. నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు మొత్తం 10 దొంగతనం కేసులను ఛేదించి రూ. 27.51 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 ఆదివారం 8-11-2026



ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: సురేఖమ్మ

236 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మంచిర్యాల: ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు శనివారం ఆయన నివాసం వద్ద మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ ప్రాంతాలకు చెందిన 236 మంది లబ్ధిదారులకు రూ. 2,36,27,376 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో కలిసి సురేఖమ్మ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని తెలిపారు. ఇప్పటివరకు మంచిర్యాల నియోజకవర్గంలో 3,388 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు పూదరి తిరుపతి, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లీకేజీకి మరమ్మతులు చేయకుండా వీధి నల్లా తొలగింపు

25 ఏళ్లుగా తాగునీరు అందిస్తున్న నల్లా మూసివేత.. స్థానికుల ఆవేదన



చిట్యాల క్రైమ్ మిర్రర్: నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు వెంకటాపురంలో తాగునీటి నల్లా లీకేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఫిర్యాదు చేయగా, లీకేజీకి మరమ్మతులు చేపట్టాల్సింది పోయి వీధిలోని సాగర్ నల్లా కనెక్షన్‌ను శాశ్వతంగా తొలగించడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత 25 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు అందిస్తున్న నల్లాను అకస్మాత్తుగా తొలగించడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ గురులింగంను వివరణ కోరగా, ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఉన్నందున వీధిలోని నల్లా కనెక్షన్‌ను తొలగించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. అయితే, లీకేజీ సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు అందుకు భిన్నంగా ప్రజలకు ఉపయోగపడుతున్న వీధి నల్లా కనెక్షన్‌నే తొలగించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. 25 ఏళ్లుగా ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చిన నల్లాను తొలగించకుండా లీకేజీ సమస్యకు ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాల్సిందని అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పాండిరి గీతా రమేష్, కమిషనర్ గురులింగం స్పందించి వీధి నల్లా సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



బెల్ట్ షాపులపై పోలీసుల కొరడా!

22 మంది నిర్వాహకులకు వార్నింగ్.. మళ్లీ అమ్మితే కేసులే!.. లక్ష చొప్పున బైండ్ ఓవర్.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మర్రిగూడక్రైమ్ మిర్రర్: మండల పరిధిలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న, బెల్ట్ షాపులపై పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా, 22 మంది బెల్ట్ షాప్ నిర్వాహకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. మరోసారి మద్యం విక్రయాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజు, మర్రిగూడ ఎస్సై బి. రాంబాబు హెచ్చరించారు. కౌన్సెలింగ్ అనంతరం నిర్వాహకులను మర్రిగూడ తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి, ఒక్కొక్కరిని లక్ష రూపాయల చొప్పున బైండ్ ఓవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బెల్ట్ షాపుల పేరుతో అనధికారికంగా, మద్యం విక్రయాలు కొనసాగిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై నిఘా

గ్రామీణ ప్రాంతాల్లో అనధికారిక మద్యం విక్రయాలు, ప్రజారోగ్యంతో పాటు సామాజిక సమస్యలకు కూడా దారితీస్తున్నాయి. ముఖ్యంగా యువత మద్యానికి అలవాటు పడటం, కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, మద్యం మత్తులో గొడవలు చోటుచేసుకోవడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అనుమతులు లేకుండా మద్యం విక్రయించడం



చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బెల్ట్ షాప్ నిర్వాహకులకు కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా, అక్రమ మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీసులు సూచించారు. కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించినా, సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో బెల్ట్ షాపుల నిర్వహణకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రజలకు ఏమైనా సమాచారం ఉంటే, పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచిస్తున్నారు.

హరీష్ రావు పర్యటనకు కాంగ్రెస్ కౌంటర్.. మొసలి కన్నీరు కారుస్తున్నారు

రైతులపై ప్రేమ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు?

కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే పర్యటనలు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం.ఏ. హకీమ్



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 07: హత్నూర మండలంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు నిన్న చేపట్టిన రైతుల పర్యటనకు కౌంటర్‌గా శనివారం కాంగ్రెస్ మండల కమిటీ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం.ఏ. హకీమ్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ ముదిరాజ్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో హకీమ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేశారని ఆరోపించారు. అధికారంలో ఉన్నన్ని రోజులు రైతులను పట్టించుకోకుండా, ఇప్పుడు ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఎండిపోయిన పంటలను పరిశీలిస్తూ రైతులపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. హత్నూర మండలంలోని వెనుకబడిన గ్రామాల అభివృద్ధిని పక్కనపెట్టి, ఇక్కడి పరిశ్రమల నుంచి వచ్చే కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను తన సొంత నియోజకవర్గమైన సిద్ధిపేటకు తరలించినప్పుడు ఈ ప్రేమ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేక వరివేస్తే ఉరే అన్న నాటి మాటలను రైతులు ఇంకా మరిచిపోలేదని విమర్శించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే హరీష్ రావు రైతుల పర్యటన చేపట్టారని హకీమ్ ఆరోపించారు. రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్యానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కొన్యాల సర్పంచ్ దనంపల్లి సుజాత సత్యం, మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ ముదిరాజ్, పార్టీ ఉపాధ్యక్షుడు, మంగాపూర్ వార్డు సభ్యుడు దేవులపల్లి నవీన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చార్ల మణిదీప్, పార్టీ సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు శ్రీహరి, గంగారెడ్డి, నాయకులు ఆకుల కిష్టయ్య, నరసింహారెడ్డి, కాసాల విఠల్, తోట రాములు, పి. నరేందర్, ఎల్లకొండ యాదగౌడ్, వి. కృష్ణ, సందీప్, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార సంస్థల్లో తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలి

నార్సింగిలో నో బిన్ -- నో ట్రేడ్ పై వ్యాపారులకు అవగాహన-

గండిపేట(క్రైమ్ మిర్రర్): పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నార్సింగి సర్కిల్--45 ఆధ్వర్యంలో శనివారం నార్సింగి గ్రామంలోని వ్యాపారస్తులకు నో బిన్ -- నో ట్రేడ్ కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి వ్యాపార సంస్థ యజమాని తమ దుకాణం వద్ద తప్పనిసరిగా రెడ్ డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణాల్లో ఉత్పత్తి అయ్యే చెత్తాచెదారాన్ని రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై, బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా డస్ట్‌బిన్లలోనే వేయాలని స్పష్టం చేశారు. పరిసరాలను అపరిశుభ్రం చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించకూడదని వ్యాపారులకు సూచించారు. వ్యాపార సంస్థల నుంచి వెలువడే వ్యర్థాలను సరైన పద్ధతిలో సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందజేయడం ద్వారా గ్రామంలో చెత్త సమస్యను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు వివరించారు. కేవలం మున్సిపల్ సిబ్బంది కృషితోనే పారిశుద్ధ్యాన్ని సాధించడం సాధ్యం కాదని, వ్యాపారులు, స్థానిక ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. 'నో బిన్ -- నో ట్రేడ్' నినాదం వెనుక ఉన్న ప్రధాన



ఉద్దేశం ప్రతి వ్యాపార సంస్థలో చెత్త నిర్వహణకు తగిన ఏర్పాట్లు ఉండేలా చూడటమేనని పేర్కొన్నారు. పరిశుభ్రమైన నార్సింగి గ్రామ నిర్మాణానికి వ్యాపారులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి, వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షుడు గఫూర్, హాజీ భాయ్, పలువురు వ్యాపారస్తులు, సంబంధిత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛమైన నార్సింగి -- ఆరోగ్యకరమైన నార్సింగి లక్ష్యంగా ప్రతి వ్యాపారి తన దుకాణం నుంచే పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాలని అధికారులు పిలుపునిచ్చారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రకాషన్న దీపావళి కానుక

దుస్తులు, స్వీట్లు పంపిణీ.. కార్మికుల సేవలను కొనియాడిన నాయకులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): నిత్యం ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ముఖాల్లో దీపావళి వెలుగులు నింపేలా ప్రకాషన్న ప్రత్యేక కానుక అందించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 123వ డివిజన్ హైదర్షాకోట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి 123వ డివిజన్ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా కార్మికులకు దుస్తులు, స్వీట్లు అందజేశారు. పండుగ వేళ తమను గుర్తించి ఆత్మీయంగా కానుకలు అందజేయడంతో పారిశుద్ధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లగొప్పుల హరీష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎండనక, వాననక, దుమ్ము ధూళిని సైతం లెక్కచేయకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వారి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పండుగల సమయంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలతో సంతోషంగా గడుపుతుంటే, పారిశుద్ధ్య కార్మికులు మాత్రం ప్రజల కోసం విధులు నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. అలాంటి కార్మికుల శ్రమను



గుర్తించి వారికి గౌరవం, ఆత్మీయత అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్మికుల కష్టంలో భాగస్వాములు కాకపోయినా, వారి సంతోషంలో భాగస్వాములం కావాలనే ఉద్దేశంతోనే ఈ చిన్న దీపావళి కానుక అందజేశామని హరీష్ గౌడ్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల జీవితాల్లోనూ పండుగ వెలుగులు నిండాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మృత్యువును జయించి..

మళ్లీ కోలుకున్న కిడ్నీలు

రెండు కిడ్నీలు దెబ్బతిని అపస్మారక స్థితిలో ఆసుపత్రికి చేరిన 60 ఏళ్ల వ్యక్తికి లిమ్స్ వైద్యుల చికిత్సతో పునర్జన్మ

సకాలంలో వైద్యం అందితే డయాలసిస్ అవసరాన్ని నివారించే అవకాశం -- డాక్టర్ విజయేందర్



గండిపేట(క్రైమ్ మిర్రర్): రెండు కిడ్నీలు దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకున్న 60 ఏళ్ల వ్యక్తికి సమర్థవంతమైన వైద్య చికిత్స అందించి, తిరిగి కిడ్నీల పనితీరును సాధారణ స్థితికి తీసుకువచ్చారు తొండుపల్లిలోని లిమ్స్ న్యూరో అండ్ కార్డియాక్ ఆసుపత్రి వైద్యులు. షాద్‌నగర్‌కు చెందిన అంజయ్య అనే వ్యక్తి అపస్మారక స్థితిలో ఆసుపత్రికి చేరుకోగా, యూరాలజిస్ట్ డాక్టర్ విజయేందర్ నేతృత్వంలోని వైద్య బృందం ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించి ఆయన ప్రాణాలను కాపాడింది. వివరాల్లోకి వెళితే.. అంజయ్య సుమారు 25 రోజుల క్రితం రెండు కిడ్నీల సమస్యతో బాధపడుతూ స్థానికంగా పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవడంతో పరిస్థితి విషమించి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను తొండుపల్లిలోని లిమ్స్ న్యూరో అండ్ కార్డియాక్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించగా, ఒక కిడ్నీలో రాళ్లు ఉండటంతో పాటు మరో కిడ్నీ కూడా దెబ్బతిన్నట్లు గుర్తించారు. రోగి పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన డాక్టర్ విజయేందర్ నేతృత్వంలోని వైద్య బృందం సమస్యకు గల కారణాలను గుర్తించి అవసరమైన చికిత్స ప్రారంభించింది. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగించడంతో క్రమంగా కిడ్నీల పనితీరు మెరుగుపడింది. ఆరోగ్య పరిస్థితి పూర్తిగా కుదుటపడటంతో అంజయ్యను శనివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. “ఆసుపత్రికి వచ్చినప్పుడు నా పరిస్థితి చాలా విషమంగా ఉంది. వైద్యులు, సిబ్బంది ఎంతో శ్రద్ధతో చికిత్స అందించారు. వారి కృషి వల్లే మళ్లీ ఆరోగ్యంగా ఇంటికి వెళ్లగలుగుతున్నాను. నా ప్రాణాలు కాపాడిన వైద్యులకు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు” అని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ మాట్లాడుతూ.. కిడ్నీ సంబంధిత సమస్యలను ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. అంజయ్య గతంలో డయాలసిస్ చేయించుకున్నప్పటికీ, సమస్యకు అసలు కారణాలను గుర్తించి అవసరమైన పరీక్షల అనంతరం తగిన చికిత్స అందించినట్లు తెలిపారు. కిడ్నీల పనితీరు దెబ్బతిన్న ప్రతిసారీ డయాలసిస్ ఒక్కటే పరిష్కారం కాదని, సమస్యకు గల కారణాలను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదిస్తే కొన్ని సందర్భాల్లో కిడ్నీల పనితీరును తిరిగి మెరుగుపరిచే అవకాశం ఉంటుందని వివరించారు. కిడ్నీ సమస్యలకు సంబంధించిన లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఎప్పటికప్పుడు అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. సకాలంలో సరైన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయం కీలకం

సీబీఐటీలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం



గండిపేట(క్రైమ్ మిర్రర్): విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వ్యక్తిత్వ వికాసం, సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం ఎంతో అవసరమని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా పనితీరును మెరుగుపరిచి, వారిని భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో నవంబర్ 7న కళాశాల అసెంబ్లీ హాల్‌లో బీఈ/బీటెక్ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ (2026--27) విద్యార్థుల తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల తరగతి హాజరు, విద్యా పనితీరు, అభ్యసన సామర్థ్యాలు, ప్రగతి, మెరుగుపరచుకోవాల్సిన అంశాలపై తల్లిదండ్రులు, అధ్యాపక మెంటార్లు విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావడం, సమయపాలన పాటించడం విద్యాభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థుల హాజరు, క్రమశిక్షణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అధ్యాపక మెంటార్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పిల్లల విద్యా పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) ప్రొఫెసర్ పి.వి.ఆర్. రవీంద్రరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అధిక సమయం కేటాయించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా ఇంటి వద్ద కూడా మొబైల్ వినియోగాన్ని పరిమితం చేసుకోవాలని సూచించారు. ఫోన్ల అధిక వినియోగం వల్ల ఏకాగ్రత తగ్గడంతో పాటు చదువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల దైనందిన కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ, చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ప్రొఫెసర్ వి. బార్లా మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వివరించారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రథమ సంవత్సరం ఇన్‌ఛార్జి ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా వినియోగం పెరగడంతో విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల చదువుపై దృష్టి తగ్గి విద్యా ఫలితాలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై నియంత్రణతో పాటు పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. చదువును నిర్లక్ష్యం చేస్తే పరీక్షల ఫలితాల సమయంలో దాని ప్రభావాన్ని విద్యార్థులే ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం అధ్యాపక మెంటార్లు తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా సమావేశమై విద్యార్థుల విద్యా సామర్థ్యాలు, అభ్యసనంలో ఎదురవుతున్న ఇబ్బందులు, మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యార్థుల విజయానికి కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య సమన్వయం అత్యంత అవసరమని ఈ సమావేశం స్పష్టం చేసింది. పరస్పర సమాచార మార్పిడి, నిరంతర పర్యవేక్షణ, క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారా విద్యార్థుల విద్యా విజయంతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయవచ్చనే సంకల్పంతో సమావేశం ముగిసింది.

మున్సిపల్ కార్మికుల వేతనాల్లో అక్రమ కోతలు నిలిపివేయాలి

శంషాబాద్ జోన్‌లో ప్రొఫెషనల్ ట్యాక్స్ పేరుతో అధిక వసూళ్లు వద్దు

తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) శంషాబాద్ జోన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాల్లో నిబంధనలకు విరుద్ధంగా కోతలు విధించడాన్ని వెంటనే నిలిపివేయాలని తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని జోన్లలో కార్మికులకు ఒకే విధమైన వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం నెలకు రూ.17,748 కాగా, కార్మికుల వాటాగా ఈఎస్ఐ, ఈపీఎఫ్ కలిపి రూ.2,263 మినహాయించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ప్రొఫెషనల్ ట్యాక్స్ (పీటీ) కింద ఒక గ్రూపులోని ఏడుగురు కార్మికుల నుంచి కలిపి రూ.200 మాత్రమే కోత విధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అంటే ఒక్కో కార్మికుడి వాటా సుమారు రూ.29 మాత్రమేనని వివరించారు. అన్ని మినహాయింపుల అనంతరం కార్మికుడికి రూ.15,455 వేతనం అందాల్సి ఉంటుందని తెలిపారు. అయితే శంషాబాద్ జోన్ పరిధిలో ఒక్కో కార్మికుడి వేతనం నుంచి ప్రొఫెషనల్ ట్యాక్స్ పేరుతో రూ.200 చొప్పున కోత విధిస్తున్నారని, దీనివల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని వెంటనే సరిదిద్ది, ఏడుగురు కార్మికులకు కలిపి రూ.200 మాత్రమే మినహాయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు సంవత్సరానికి 15 క్యాజువల్ సెలవులు, 8 జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సెలవుల సౌకర్యాన్ని శంషాబాద్ జోన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులందరికీ కూడా తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ఈ సమస్యలపై శంషాబాద్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఇన్‌వార్డులో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. అనంతరం జోనల్ కార్యాలయ సూపరింటెండెంట్‌ను కలిసి కార్మికుల వేతనాల కోతలు, సెలవుల అమలుపై చర్చించినట్లు వెల్లడించారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్.. ఈ నెల నుంచి ఏడుగురు కార్మికుల గ్రూపునకు కలిపి రూ.200 మాత్రమే ప్రొఫెషనల్ ట్యాక్స్ కింద కోత విధిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు జైపాల్ రెడ్డి తెలిపారు. కార్మికుల శ్రమకు తగిన వేతనం అందించడంతో పాటు వారికి చట్టబద్ధంగా కల్పించిన సెలవులు, ఇతర సౌకర్యాలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని ఆయన కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని జోన్లలో కార్మికులకు సమాన న్యాయం జరగాలని స్పష్టం చేశారు.



సేవా కార్యక్రమాలతో దీపావళి వేడుకలు..

వి ఆర్ ఫర్ యు గ్రూప్ ఆత్మీయ సమ్మేళనం

గండిపేట(క్రైమ్ మిర్రర్): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వి ఆర్ ఫర్ యు గ్రూప్ సభ్యులు ఈ ఏడాది కూడా ఆత్మీయంగా సమావేశమై పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ బహుమతులు, మిఠాయిలు పంచుకున్నారు. అంతేకాకుండా గ్రూప్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించడం, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం తమ గ్రూప్ ప్రధాన లక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు. పండుగలు కేవలం కుటుంబ సభ్యులతోనే కాకుండా సమాజంలోని అందరితో కలిసి ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రజానాయకుడు, మాజీ కౌన్సిలర్ రామ కృష్ణారెడ్డి, గ్రూప్ అధ్యక్షుడు సాంబశివరావు, కార్యదర్శి సీతారామదాసుతో పాటు సభ్యులు ప్రదీప్ రావు, నాగేంద్రరావు, రాంబాబు, రంగాచారి, నాగభూషణం, డాక్టర్ ప్రభావతి, విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఆంధ్రా బ్యాంక్ సర్కిల్ సమీపంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను శ్రీరామ కృష్ణారెడ్డి ఘనంగా సత్కరించారు. ఎండనక, వాననక రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలను శ్రద్ధ, నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పోలీసు సిబ్బంది సేవలను గుర్తించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం విధులు నిర్వహించే పోలీసు సిబ్బందిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆత్మీయత, సేవాభావం, పరస్పర గౌరవం కలగలిసిన ఈ దీపావళి వేడుకలు సభ్యుల్లో ఆనందాన్ని నింపాయి.

నో బిన్ -- నో ట్రేడ్ తనిఖీలు..

రూ.7,700 జరిమానా

ఖానాపూర్, వట్టినాగులపల్లిలో 50 దుకాణాల తనిఖీ..

నిబంధనలు పాటించని వ్యాపారులకు జరిమానా



గండిపేట(క్రైమ్ మిర్రర్): పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా నార్సింగి సర్కిల్--45 పరిధిలోని ఖానాపూర్, వట్టినాగులపల్లి గ్రామాల్లో ‘నో బిన్ -- నో ట్రేడ్’ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని వ్యాపారులకు మొత్తం రూ.7,700 జరిమానా విధించారు. నార్సింగి సర్కిల్--45 అధికారులు రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాల్లోని వ్యాపార సముదాయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 50 దుకాణాలను పరిశీలించారు. ప్రతి వ్యాపార సంస్థ వద్ద తప్పనిసరిగా చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని వ్యాపారులకు సూచించారు. దుకాణాల నుంచి వెలువడే వ్యర్థాలను రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా నిర్ణీత పద్ధతిలో పారవేయాలని అధికారులు స్పష్టం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి వ్యాపారి బాధ్యత అని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు తీసుకుంటూ తనిఖీల్లో భాగంగా మొత్తం రూ.7,700 జరిమానా విధించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ‘నో బిన్ -- నో ట్రేడ్’ కార్యక్రమం కేవలం తనిఖీలకే పరిమితం కాదని, వ్యాపారుల్లో పారిశుద్ధ్యంపై బాధ్యతను పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి దుకాణంలో చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకుని, తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించవచ్చని వివరించారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పారిశుద్ధ్య నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన నార్సింగి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 8-11-2026



హెచ్ఎండీఏ ఉద్యోగులకు మట్టి ప్రమిదల దీపావళి కానుక

సంప్రదాయ కుమ్మరి కళాకారులకు ప్రోత్సాహం..

ఉద్యోగులందరికీ రంగురంగుల మట్టి దీపాల పంపిణీ

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): దీపావళి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఉద్యోగులకు ప్రత్యేక కానుక అందించింది. పర్యావరణహితమైన సంప్రదాయ మట్టి ప్రమిదలను ప్రోత్సహించడంతో పాటు స్థానిక కుమ్మరి కళాకారులకు అండగా నిలిచే ఉద్దేశంతో సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రంగురంగుల మట్టి దీపాలను ఉచితంగా పంపిణీ చేసింది. అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తరఫున జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్), కార్యదర్శి (ఎఫ్ఏసీ) శ్రీనివత్స కోట ఐఏఎస్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌కు చెందిన కుమ్మర మహిళా సంఘం నుంచి ఈ మట్టి ప్రమిదలను కొనుగోలు చేయడం విశేషం. తద్వారా సంప్రదాయ మట్టి దీపాల తయారీపై ఆధారపడిన మహిళా కళాకారులకు ఉపాధి, ఆర్థిక ప్రోత్సాహం అందించినట్లయింది. హెచ్ఎండీఏలోని అన్ని విభాగాల ఉద్యోగులకు రంగురంగుల మట్టి దీపాల పెట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్లానింగ్ (సీఎంసీ, జీహెచ్ఎంసీ, ల్యాండ్ పూలింగ్) యశ్వంత్ రావు, డైరెక్టర్ ప్లానింగ్ (మేడ్చల్, ఘట్‌కేసర్, ఎల్ఆర్ఎస్) కె. వికాస్, హుమ్టా మేనేజింగ్ డైరెక్టర్ బి. జీవన్ బాబుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సంప్రదాయ కళలు, స్థానిక చేతివృత్తుల వారికి ప్రోత్సాహం అందించడంతో పాటు సంస్థ ఉద్యోగుల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. మట్టి ప్రమిదల వినియోగం ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను చాటడంతో పాటు పర్యావరణహితమైన దీపావళి వేడుకలకు ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. చీకటిపై వెలుగుల విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగ సందర్భంగా మట్టి దీపాలను అందించడం పట్ల హెచ్ఎండీఏ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులందరినీ భాగస్వాములను చేస్తూ, సంప్రదాయ కళాకారులకు చేయూతనిచ్చేలా చేపట్టిన ఈ కార్యక్రమం సంస్థలో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచింది.

రూ.3.60 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో మొత్తం రూ.3 కోట్ల 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. చాలాకాలంగా రోడ్ల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతవాసులకు నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో ఉపశమనం కలగనుంది. ముఖ్యంగా రోడ్ల అధ్వాన్న పరిస్థితుల కారణంగా వాహనదారులు, పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా కొంతమేర పరిష్కారం కానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి పనులు పూర్తయితే కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు స్థానిక ప్రజలకు నిత్య ప్రయాణాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా షాద్‌నగర్ విద్యార్థులకు ఎంజీఐటీలో ప్రయోగశాలల సందర్శన

గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ విద్యాసంస్థల్లో సాంకేతిక విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మెంటర్--మెంటీ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు విలువైన అవకాశాలు లభిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మెంటర్ సంస్థగా వ్యవహరిస్తున్న మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ), హైదరాబాద్‌లో శనివారం షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు రెండో విడత ప్రయోగశాలల సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన డిప్లొమా విద్యార్థులు, అధ్యాపక ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంజీఐటీలోని ఆధునిక సాంకేతిక సదుపాయాలు కలిగిన వివిధ ఇంజినీరింగ్ ప్రయోగశాలలను సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న అధునాతన పరికరాలు, వాటి పనితీరు, సాంకేతిక వినియోగంపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఎంజీఐటీలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగాల






అధ్యాపకులు విద్యార్థులకు ప్రయోగశాలల్లోని పరికరాల పనితీరు, వాటి ప్రాయోగిక అనువర్తనాలను వివరించారు. కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా సాంకేతిక అంశాలను ఎలా నేర్చుకోవాలో తెలియజేశారు. ప్రయోగశాలలను సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రాయోగిక విద్యా బోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు తమ అనుభవాలను విద్యార్థులు, అధ్యాపక ప్రతినిధులతో పంచుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఎలా పొందవచ్చో వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు విద్యాపరమైన, సాంకేతిక, మౌలిక సదుపాయాల పరంగా సహకారం అందించి వాటి సామర్థ్యాన్ని పెంపొందించడమే మెంటర్--మెంటీ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా ఎంజీఐటీ షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అధ్యాపకుల అభివృద్ధి, పాఠ్యప్రణాళిక అమలు, ప్రయోగశాలల అభివృద్ధి, విద్యాపరమైన మార్గదర్శకత్వం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో సహకారం అందిస్తోంది. ఈ ప్రయోగశాలల సందర్శనతో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అవగాహన కలగడమే కాకుండా, రెండు విద్యాసంస్థల మధ్య పరిజ్ఞాన మార్పిడి మరింత బలోపేతం కానుంది. ఎంజీఐటీ ఈఈఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. నాగశేఖర్ రెడ్డి నోడల్ అధికారిగా ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్ర మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో కార్యక్రమం కొనసాగుతోంది.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎంఐఎం నేతల కృషి

డీసెంట్ కాలనీని సందర్శించి అధికారులతో మాట్లాడిన నాయకులు..

కొత్త సీవరేజ్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన

గండిపేట(క్రైమ్ మిర్రర్): స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ఎంఐఎం నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులతో చర్చించారు. హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, బహదూర్‌పురా ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ ఆదేశాల మేరకు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహమ్మద్ నవాజుద్దీన్ అహ్మద్ శనివారం సులేమాన్ నగర్ మాజీ కార్పొరేటర్‌తో కలిసి హసన్‌నగర్‌లోని పిల్లర్ నంబర్ 258 సమీపంలో ఉన్న డీసెంట్ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యలను వారు స్వయంగా పరిశీలించి, స్థానికుల నుంచి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ (జలమండలి) డీజీఎం, సెక్షన్ మేనేజర్‌లతో మాట్లాడి, డీసెంట్ కాలనీలో నూతన సీవరేజ్ లైన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన అంచనాలు (ఎస్టిమేట్) సిద్ధం చేసి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని



కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. తమ కాలనీ సమస్యను గుర్తించి పరిష్కారానికి చొరవ చూపిన ఎంఐఎం నాయకులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

సీసీ రోడ్ల క్యూరింగ్ కోసం గ్రీన్ ట్యాంకర్ ల నీటినే వాడాలి

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

గండిపేట(క్రైమ్ మిర్రర్): సీసీ రోడ్ల క్యూరింగ్ కోసం సివరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (ఎస్ టీ పీ) ల నుంచి నీటిని వాడుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం బుద్వేల్ లోని రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోన్ పరిధిలోని కాంట్రాక్టర్ ల అసోసియేషన్ నాయకులతో ఆయన సమావేశమైనారు. ఎల్ ని నో నేపద్యం లో బోరు నీటిని గాని, మంచి నీటిని గాని సీ సీ రోడ్ల క్యూరింగ్ కోసం వాడవద్దన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ కోసం అందరం కలిసి కట్టుగా ముందుకు సాగాలన్నారు. మీర్ అలం ఎస్ టి పీ, అత్తాపూర్ ఎస్ టీ పీ, నూర్ మహ్మద్ కుంట వద్ద గల ఎస్ టీ పీ, హసన్ నగర్ వద్ద గల ఎస్ టీ పీ ల నుంచి గ్రీన్ ట్యాంకర్ లను వాడుకోవాలన్నారు. అందుకు జలమండలి అధికారులకు సూచనలు



ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ ఎస్ ఈ నరేందర్ గౌడ్, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హనుమంత్ సాగర్, గౌతమ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల చించివేతపై కాంగ్రెస్ కార్యకర్తల ఆగ్రహం

అభివృద్ధిలో పోటీ పడాలి.. చిల్లర రాజకీయాలు చేయొద్దు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ గ్రంథాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని కొందరు వ్యక్తులు చించివేయడంపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు ఎంతో శ్రమించి గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే కొందరు ఇతర పార్టీలకు చెందిన వ్యక్తులు కావాలనే వాటిని చించివేయడం దురదృష్టకరమని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. ఇది కేవలం పార్టీ ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం మాత్రమే కాదని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాన్ని, ఎమ్మెల్యే పట్ల ప్రజలకు ఉన్న గౌరవాన్ని అవమానించడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు, విమర్శలు సహజమని, ప్రజాస్వామ్యంలో వాటికి స్థానం ఉంటుందని అన్నారు. అయితే ఇతర పార్టీల కార్యక్రమాలకు సంబంధించిన ఫ్లెక్సీలను చించివేయడం వంటి చర్యలు రాజకీయ సంస్కృతికి విరుద్ధమని హితవు పలికారు. నిజంగా ధైర్యం ఉంటే గ్రామ అభివృద్ధి పనుల్లో పోటీ పడాలని, అంతేకానీ ఫ్లెక్సీలు చించివేసి రాజకీయాలు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే పోలీసులను ఆశ్రయించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ధ్వంసమైన ప్రతి ఫ్లెక్సీకి సంబంధించిన నష్టాన్ని కూడా చట్టబద్ధంగా వసూలు చేసేందుకు చర్యలు చేపడతామని హెచ్చరించారు. రాజకీయ పోటీ ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధి కోసం ఉండాలి తప్ప వ్యక్తిగత కక్షలు, విధ్వంసక చర్యల కోసం కాదని కాంగ్రెస్ కార్యకర్తలు స్పష్టం చేశారు.



మాస్టర్ మైండ్స్ పాఠశాలలో అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

విద్యార్థుల వినూత్న మానవహారం ప్రత్యేక ఆకర్షణ

వనపర్తి, నవంబర్ 07 క్రైమ్ మిర్రర్: వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో దీపావళి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి అట్టహాసంగా నిర్వహించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని శనివారం పాఠశాలలో నిర్వహించిన సంబరాలు విద్యార్థుల ఉత్సాహం, సందడితో కన్నులపండువగా సాగాయి.



విద్యార్థుల మానవహారం ప్రత్యేక ఆకర్షణ: ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు పాఠశాల యూనిఫామ్‌లతో మైదానంలో ప్రత్యేకంగా నిలబడి దీపావళి శుభాకాంక్షలను తెలియజేస్తూ అక్షరాల రూపంలో వినూత్న మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థుల సమిష్టి ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి: ఈ సందర్భంగా కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే పండుగ అని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ టపాసులకు దూరంగా ఉండి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులలో ఐక్యత, సృజనాత్మకత, ఉత్సాహాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.